
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శుక్రవారం నవంబర్ 07 2025 | సంపుటి :03 | సంచిక :127 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం..
## ఐఎన్ఎస్ ఇక్షక్ జలప్రవేశం



కొచ్చి: దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం మొదలైంది. కొచ్చిలోని సదరన్ నేవల్ కమాండ్‌లో ఐఎన్ఎస్ ఇక్షక్ జల ప్రవేశం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఐఎన్ఎస్ ఇక్షక్ ద్వారా సముద్ర సర్వే వ్యవస్థలో కీలక ముందడుగు పడింది. ఈ నౌకను గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ.. 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించింది. ఇక్షక్ జల ప్రవేశ కార్యక్రమానికి నౌకాదళ అధిపతి దినేశ్ కె త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియన్ల ఫైర్



మిగతాది 2లో

## యువతకు మీరు రోల్ మోడల్..
### మహిళల జట్టుతో రాష్ట్రపతి ముర్ము



ఢిల్లీ: తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. నేడు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన టీమ్ఇండియా సభ్యులు ప్రథమ పౌరురాలితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్‌తో సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు. పేజి 2లో ▶



## సర్.. మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి ?
### ప్రధానిని అడిగిన హర్లీన్ డియోల్

తొలిసారి వన్డే ప్రపంచ కప్‌ను నెగ్గిన భారత మహిళా జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించిన ఆయన వారిని ప్రశంసించారు. ఫైనల్ బంతిని హర్మన్ జేబులో వేసుకోవడం గురించి ఆయన చర్చించారు. అదృష్టవశాత్తూ బంతి తన దగ్గరకు వచ్చిందని, దాన్ని తన దగ్గరే పెట్టుకున్నానని హర్మన్ చెప్పింది. హర్లీన్ డియోల్ 2021లో ఇంగ్లాండ్‌పై అందుకున్న అద్భుత క్యాచ్‌ను కూడా ప్రధాని గుర్తు చేశారు. ఆ సంభాషణ వీడియోను ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని హర్లీన్ డియోల్ ఓ ప్రశ్న అడిగింది. దానికి ఆయనతో సహా మిగతా ప్లేయర్లూ అంతా నవ్వేశారు. ప్రధాని మోదీతో ఒక్కొక్క ప్లేయర్ వరుసగా మాట్లాడుతూ వచ్చారు. హర్లీన్ డియోల్ వంతు వచ్చేసరికి.. ఆమె ఎలాంటి ప్రశ్న అడుగుతుంది? ఏం మాట్లాడుతుందని అంతా ఎదురుచూశారు. మైక్ అందుకున్న డియోల్ 'సర్, మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది. పేజి 2లో ▶

## సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. పేజి 2లో ▶

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష





## కార్యకర్తలకు అండగా టీడీపీ



- సుబ్బానాయుడు కుటుంబాన్ని ఆదుకుంటాం
- మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు లోకేష్ నివాళులు
- దగదర్తిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
- పార్టీకి, ప్రజలకు సుబ్బానాయుడు అందించిన సేవలను స్మరించుకున్న లోకేష్
- క్రమశిక్షణ, పట్టుదలకు సుబ్బానాయుడు మారుపేరు అని కొనియాడిన లోకేష్
- సుబ్బానాయుడు కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ
- కార్యకర్తల సంక్షేమానికి రూ.135 కోట్లు ఖర్చు చేశాం: లోకేష్
- కావలి నియోజకవర్గంలో లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం
- పల్లా శ్రీనివాసరావు, ఫరూఖ్, అజీజ్, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద ఇతర ముఖ్య నేతలు హాజరు


మిగతాది 2లో






## చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు..
### పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. పేజి 2లో ▶



## కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశానికి అనుమతి రద్దు



హైదరాబాద్: బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం నిర్వహించబోయే సమావేశానికి పోలీసులు అనుమతి రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై భాజపా శ్రేణులు మండిపడుతున్నాయి. తొలుత అనుమతిచ్చి రద్దు చేయడం ఏంటని భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం బోరబండలో సమావేశం నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకు[ండా] సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

## మహిళా డీఎస్పీలు మరో తరానికి ఆదర్శం కావాలి: డీజీపీ శివధర్‌రెడ్డి



మిగతాది 2లో

## జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మిగతాది 2లో

# సంపాదకీయం

## బిహార్ ఓటర్లు కోరుతున్న మార్పు ఏమిటి

'బద్లావ్ తో హెూనా ఛాహియే' (ఒక మార్పు రావాలి) అని తనను తాను 'నాయీ'గా స్వయంగా చెప్పుకున్న ఒక పెద్ద మనిషి అన్నాడు. ఆ వ్యాఖ్యకు ప్రతిస్పందనగా కర్పూరీ ఠాకూర్ గురించి నేను ప్రస్తావించాను. ఆయన ముఖంలో ఆనందరేఖలు విరిశాయి. అయితే తాను, తన కుటుంబంలోని 20 మంది ఓటర్లు ఓటు వేసేందుకు ప్రేరణ అయ్యే మార్పు ఏమిటో ఆయన విడమరిచి చెప్పలేదు. 'అబ్ ఆప్ సమ్జ జాయియే' (మీరు మీ అభిప్రాయానికి రావచ్చు) అని ఆయన నిష్కర్షగా అన్నాడు.
మార్పు ఏమిటి? ప్రభుత్వం మారడం, పాలనా వ్యవస్థలో మార్పు సంభవించడమే మార్పు అని నేను విశ్వసిస్తున్నాను. బిహార్‌కే కాదు, దేశానికీ ఇటువంటి మార్పు అత్యవసరమని, జరూరుగా జరగాలని భావిస్తున్నాను. అయితే బిహార్ ఓటర్లు ఆకాంక్షిస్తున్న మార్పు బహు విధాలుగా ఉండడంతో పాటు అస్పష్టంగా ఉన్నది. ఉత్తర బిహార్‌లో పక్షం రోజుల పర్యటనతో ఈ వాస్తవం నాకు తెలిసివచ్చింది. మార్పు బహుళత్వం, అస్పష్టత గురించి నా పర్యటనానుభవాలు నన్ను జాగరూకుడిని చేశాయి. సాధారణ ఓటర్ల (అత్యధికులు పురుషులే)తో మాటా మంతీ ద్వారా బిహారీలు బహుళ మార్పులు కోరుతున్నారని, అవి ఒక దానితో ఒకటి పోటీ పడడమే కాకుండా ఘర్షణపడుతున్నాయని కూడా నాకు విశదమయింది. అనేక పరివర్తనలను సాధించవలసిన బృహత్తర బాధ్యతను సున్నిత ప్రజాస్వామిక సాధనమైన ఓటు నిర్వహిస్తోంది. ఆ పరివర్తనలను సంపూర్ణంగా సాధించడంలో ఇప్పటికే చాలా జాప్యం చోటుచేసుకున్నది.మొదటి మార్పు సామాజిక న్యాయం. అగ్ర కులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాధించవలసిన సామాజిక విప్లవం. బిహార్ జనాభాలో 11 శాతం కంటే తక్కువగా ఉన్న అగ్ర కులాలవారు సమాజం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలపై సంపూర్ణ పెత్తనం చెలాయిస్తున్నారు. పేదలు, నిరుపేదలను సంఘటితపరచడం ద్వారా కుల వ్యవస్థ వెన్ను విరచడాన్ని లక్ష్యంగా చేసుకున్న మండల్ ఉద్యమానికి లాలూప్రసాద్ యాదవ్ నాయకత్వం వహించారు. అయితే ముఖ్యమంత్రి పదవిని ఆయన రెండు పర్యాయాలు నిర్వహించిన తరువాత ఆ సామాజిక విప్లవం నిలిచిపోయింది. పరిపాలన పట్ల అశ్రద్ధ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఉదాసీనత, అధికారాన్ని ఒక కులం చుట్టూ కేంద్రీకృతం చేసి, కుటుంబ పాలన చేయడంతో లాలూ మూడో పర్యాయం పదవీ కాలం ముగించేనాటికి ప్రభుత్వం మారితీరవలసిన అనివార్యత ఏర్పడింది. సామాజికంగా వెనుకబడిన కులాల, ఆర్థికంగా వెనుకబడిన కులాల, మహా దళితుల మద్దతుతో అగ్ర కులాల ఆధిపత్యం మళ్లీ రాజ్యాధికారాన్ని సాధించుకున్నది. క్రింది స్థాయి సామాజిక శ్రేణులలో ఐక్యత యాదవ్%–% ముస్లిం సంకీర్ణంగా సంకోచించింది (ఇటీవలి కుల గణన ప్రకారం బిహార్ జనాభాలో యాదవులు 14.2శాతం కాగా ముస్లింలు 17.7శాతంగా ఉన్నారు).

ఎడిటర్ చైతన్య

## కార్యకర్తలకు అండగా టీడీపీ

మొదటి పేజీ తరువాయి



**దగదర్తి, నవంబర్ 06 (సదా మీకోసం):**
నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.
ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ, దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, కేవలం తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. ఆ పసుపు జెండా చూస్తేనే కార్యకర్తలకు ఒక ఎమోషన్ అన్నారు. మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది టీడీపీ అని స్పష్టం చేశారు. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నామని తెలిపారు.క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు అని లోకేష్ కొనియాడారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చానని, సుబ్బానాయుడు తనకు దగ్గరగా ఉండేవారని, ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కేబినెట్ మీటింగ్ లో ఉన్నప్పుడు బ్రెయిన్ స్టోక్ సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించానని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పానని తెలిపారు. సుబ్బానాయుడు అన్నను కోల్పోవడం చాలా బాధాకరం, భానుని కూడా కోల్పోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు ఆనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారన్నారు. టీడీపీ కార్యకర్త కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నప్పుడు సుబ్బానాయుడు నాయకత్వంలో ఆ కుటుంబానికి అండగా నిలిచామని, భూమి పత్రాలను సొంత నిధులతో విడిపించారని తెలిపారు. చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్ గా చాలా కష్టపడ్డారన్నారు. యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు తనతో ఐదు రోజులు, మూడు పూటలా నాతోనే ఉండి, నియోజకవర్గ, జిల్లా సమస్యలపై చర్చించారని తెలిపారు.సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు, కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ బాధ్యతను జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని చెప్పారు. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని, అన్నీ గమనిస్తున్నామని, దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన నారా లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

మొదటి పేజీ తరువాయి

ఏఐని వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ – పాలనలో టెక్నాలజీ – ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷–లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷–లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు..

### పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు.

## మహిళా డీఎస్పీలు మరో తరానికి ఆదర్శం కావాలి: డీజీపీ శివధర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవాలని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రూప్ -1 ద్వారా ఎంపికైన డీఎస్పీలకు హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ హాజరయ్యారు. మొత్తం 112 మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద బ్యాచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ కూడా పాల్గొన్నారు.

# నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియన్ల ఫైర్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను బ్యాంకు యూనియన్లు తీవ్రంగా ఖండించాయి. దేశానికి ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంతోసేవ చేస్తున్నాయని, అలాంటి బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న ఉద్దేశాలు మానుకోవాలని హితవుపలికాయి. మూలధన సాయం అందించి బ్యాంకులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 9 ట్రేడ్ యూనియన్లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద 90 శాతం ఖాతాలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే తెరుచుకున్నాయని యూఎఫ్‌బీయూ గుర్తు చేసింది. ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలు ఈ బ్యాంకుల ద్వారానే అందుతున్నాయని తెలిపింది. గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత ప్రభుత్వరంగ బ్యాంకులతోనే సాధ్యమైందని పేర్కొంది. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ ఇంతటి పటిష్ఠంగా ఉండడానికీ పీఎస్‌బీలే కారణమంది. అలాంటి పీఎస్‌బీలను ప్రైవేటీకరిస్తే జాతి ప్రయోజనాలకు విఘాతం కలుతుందని పేర్కొంది. ఉద్యోగ భద్రతతో పాటు, ప్రజల సొమ్ముకూ భద్రత ఉండబోదని తెలిపింది. ప్రైవేటీకరణ వల్ల కార్పొరేట్లకే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండబోదనని తెలిపింది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం నుంచి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. మూలధనం, టెక్నాలజీ ఆధునికీకరణ, పారదర్శక పాలన ద్వారా బ్యాంకులను బలోపేతం చేయాలని కోరింది.
స్పీడ్ లిమిట్.. బడ్జెట్ ఫ్రెండ్లీ రెస్టరంట్స్.. గూగుల్ మ్యాప్స్‌లో కొత్త ఫీచర్లు!
డిపాజిటర్లు, ఉద్యోగులు, సాధారణ పౌరులపై ప్రభావం చూపే ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో పాటు పార్లమెంట్ వేదికగానూ చర్చ జరగాలని యూఎఫ్‌బీయూ సూచించింది. జాతీయాకరణకంటే ముందు బ్యాంకులు పారిశ్రామిక వేత్తలు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు మాత్రమే సేవలందించిన విషయాన్ని యూఎఫ్‌బీయూ గుర్తుచేసింది. ప్రైవేటీకరణ తర్వాతే రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు, గ్రామీణ ప్రాంత రైతులకు రుణాలు లభిస్తున్నాయంది. ప్రభుత్వరంగ బ్యాంకులు లక్షలాది గ్రామాలకు విస్తరించగా.. ప్రైవేటు బ్యాంకులు గ్రామీణ స్థాయిలో నామమాత్రంగానే సేవలందిస్తున్నాయని గుర్తుచేసింది. ఆర్థికమాంద్యం, కొవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వరంగ బ్యాంకులు దేశానికి వెన్నుదన్నుగా నిలిచాయని పేర్కొంది.

**నిర్మలా సీతారామన్ ఏమన్నారు?**
ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల ఆర్థిక సంఘటితానికి, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సరికాదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయాకరణ వల్ల అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. "బ్యాంకుల జాతీయాకరణ వల్ల ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలకు సహాయం చేయగలిగాం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రొఫెషనల్‌గా ఉండలేకపోయాయి. జాతీయాకరణ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరి దగ్గరకూ తీసుకెళ్లలేమన్నది తప్పు" అని బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

# యువతకు మీరు రోల్ మోడల్..

మొదటి పేజీ తరువాయి

"మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్‌ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయాన్ని కోట్లాది మంది భారతీయులు వేడుకగా చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతలను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమష్టి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారు" అని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రాష్ట్రపతికి బహూకరించింది.
భారత మహిళల జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సాహాన్నివ్వాలని మోదీ సూచించారు.

## సర్.. మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి ?

మొదటి పేజీ తరువాయి



మీ స్కిన్‌కేర్ వెనక రహస్యమేంటో మాకు చెప్పగలరా?' అని నవ్వుతూ అడిగింది. ఊహించనివిధంగా ఎదురైన ప్రశ్నకు అంతా ఒక్కసారిగా నవ్వేశారు. ప్రధాని మోదీ కూడా చిరునవ్వుతో స్పందించి 'నేను వాటి గురించి ఆలోచించను' అంటూ సమాధానం ఇచ్చారు. వెంటనే జట్టు సభ్యుల్లో ఒకరు 'సర్, ఇది దేశంలోని కోట్లాది మంది ప్రేమ వల్లే' అనగానే అంతా మరోసారి నవ్వేశారు. ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ సరదాగా స్పందిస్తూ 'చూశారా సర్, ఇలాంటివారిని నేను డీల్ చేయాల్సి వచ్చింది. అందుకే, నా జుట్టు త్వరగా తెల్లబడిపోయింది' అనేశారు. ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారత మహిళా జట్టు కలవనుంది.

**దీప్తి 'లార్డ్ హనుమాన్' టాటూ గురించి..**
భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ వేయించుకున్న హనుమాన్ టాటూ గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా అడిగారు. 'హనుమంతుడి టాటూ ఉంది. అది ఎలా సాయపడింది?' అని అడగ్గా.. "నాకు హనుమంతుడంటే చాలా ఇష్టం. నేను ఎక్కువగా నమ్ముతా. నా ఆటతీరు మెరుగుకావడానికి వ్యక్తిగతంగా నాకు సాయపడింది ఈ టాటూ. మీరు ఇచ్చే ప్రసంగాలను తరచూ వింటుంటా. చాలా క్లిష్టమైన విషయాలనూ ప్రశాంతంగా హ్యాండిల్ చేస్తారు. ఆ లక్షణం చూసి నేను చాలా నేర్చుకున్నా" అని దీప్తి సమాధానం ఇచ్చింది.

**జెమీమా భావోద్వేగంపై..**
ఆసీస్‌తో మ్యాచ్ సమయంలో జెమీమా రోడ్రిగ్స్ తీవ్ర భావోద్వేగానికి గురైంది. ఈ విషయంపై ప్రధాని ఆమెను అడిగారు. దానికి జెమీమా స్పందిస్తూ " అది సెమీఫైనల్ మ్యాచ్. గతంలో మేం చాలా సార్లు ఆసీస్‌పై విజయానికి చేరువగా వచ్చి ఓటమిపాలయ్యాం. వరల్డ్ కప్ సెమీస్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లే సమయానికి నా అజెండా ఒక్కటే. చివరి వరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాలి. హర్మన్‌తో కలిసి మంచి భాగస్వామ్యం నిర్మించగలిగా. నేను సెంచరీ చేసినా.. ఆ తర్వాత వచ్చిన దీప్తి, రిచా వేగంగా ఆడకపోయి ఉంటే మ్యాచ్‌ను గెలవడం కష్టమయ్యేది. అందుకే, ఆ విజయం జట్టుగా పడిన కష్టానికి ప్రతిఫలం. మేం వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయినా సరే కలిసికట్టుగా పుంజుకున్నాం. ఎన్నిసార్లు విజయం సాధించామనేది కాదు.. కిందపడినప్పుడు పైకి లేవడమనే దానిపై ఎక్కువగా దృష్టిపెట్టాం. ఇతర టీమ్‌ల కంటే ఈ జట్టు మెరుగ్గా చేసి చూపించింది" అని జెమీమా వెల్లడించింది.

**మా అమ్మ సందేశమిది: అరుంధతి**
"ఈ సందర్భంగా నేను మా అమ్మ సందేశాన్ని మీతో పంచుకోవాలని అనుకుంటున్నా. మీతో మాట్లాడే అవకాశం నాకు దొరకదని అనుకున్నా. చాలా అదృష్టంగా భావిస్తున్నా. మిమ్మల్ని ఆమె తన హీరోగా అనుకుంటున్నట్లు చెప్పమంది. ఇప్పటికే నాలుగైదు సార్లు మా అమ్మ అడిగింది. ఎప్పుడు మీరు ప్రధానిని కలుస్తారు?" అని అరుంధతి వెల్లడించింది.

తెలుగు-వెలుగు

శుక్రవారం నవంబర్ 07 2025

# ఘనంగా సదర్ సమ్మేళనం



**సదాశివపేట నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**

పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో బుధవారం రాత్రి లడ్డుయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించారు.పోతులను అలంకరించి డిజె సౌండ్, బ్యాండ్ లతో కాలనీలో ఊరేగించారు. అనంతరం ఆటో స్టాండ్ వద్ద పోతుల విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుచింత సాయినాథ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కోడూర్ రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగాసదర్ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న లడ్డు యాదవ్ బృందాన్ని అభినందించారు. ఉత్సవాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందనివారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్, కొత్త గొల్ల సోమశంకర్, మంబిగారి ఆంజనేయులు, కాజా పాషా, నాసిర్, గొల్ల విజయ్ కుమార్, నందు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో హెూరెత్తిస్తున్న జారే మరియు పసుపులేటి





ఈరోజు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా ప్రతి ఇంటి గడపగడపకు నవీన్ యాదవ్ గారి గెలుపుకై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఆడబిడ్డను. అక్క చెల్లి తమ్ముడు అన్న అనుకుంటూ ఓటును అభ్యర్థిస్తున్న. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారితో కలిసి రెహమత్ నగర్ డివిజన్లో ప్రచారం నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం శ్రేణుల ప్రచారం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కెపిహెచ్బి కాలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీ కాలనీలో అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద రెడ్డి, చలసాని నళినీకాంత్, రాజు ముదిరాజ్, కళ్యాణ్ ఇతర నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# శంషీగూడ నక్షత్ర రూప ధర్మశాస్త్ర దేవస్థానంలో మహా పడిపూజ కార్యక్రమం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి లోని శంషీగూడ నక్షత్ర రూప ధర్మశాస్త్ర దేవస్థానంలో బుధవారం రాత్రి హరి హర పుత్ర అయ్యప్ప స్వామి 18 కలశాల మహా పడిపూజ మహెూత్సవం అఖండ నిష్టాపరులు, అఖిలభారత అయ్యప్ప స్వామి సేవ సంఘం కార్యదర్శి మన్యశ్రీ అరుణ్ గురు స్వామి స్వర్ణ కరకమలములచే ఘనంగా జరిగింది.ఆలయ వ్యవస్థాపకులు జె. భాస్కర్ గురుస్వామి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మహా పడిపూజ భజనాదికములో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనమును గావించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులైనారు. పూజానంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ ఈ విధమైన ఆధ్యాత్మిక మహెూత్సవాలు సమాజంలో భక్తి, సదాచారం, ఐక్యతను పెంపొందిస్తాయి. అయ్యప్ప స్వామి భక్తుల నియమ నిష్ఠలు, సేవా భావం అందరికీ ఆదర్శప్రాయమైనవనీ, నేటి తరానికి కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక దిశలో ప్రేరణ లభిస్తుందని అన్నారు.ఆలయ పూజారులు, భజన మండలి సభ్యులు, అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొని మహా పడిపూజను విజయవంతంగా నిర్వహించారు.

# టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులను మర్యాద పూర్వకంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కలిశారు.

# ఇదేమి ప్రభుత్వం చాలాన్ల ప్రభుత్వమా...?

- మండిపడుతున్న వాహనదారులు...
- వ్యతిరేకత మూట కట్టుకుంటున్న ప్రభుత్వం...
- పోలీసుల అడ్డగోలు ట్రాఫిక్ చాలన్లతో విసిగిపోతున్న వాహనదారులు..
- కాలనీలకు వచ్చి పోలీసులు చాలాన్లు విధిస్తున్నారు.
- కాలనీలకు వచ్చి ట్రాఫిక్ చాలన్లు విధించే హక్కు పోలీసులకు ఉందా..?
- టార్గెట్ కోసమే నా..?
- చలాన్ల పేరుతో వాహనాదారుల జేబులు లూటీ...













కాలనీలా లోపటికి వచ్చి చాలను విధించే హక్కు ట్రాఫిక్ పోలీసులకు ఉందా...? రహదారులపైనే ట్రాఫిక్ పోలీసులు చాలాన్లు విధించే హక్కు ఉంది..! కానీ ఇప్పుడు సరికొత్తగా పోలీసులు కాలనీలలోకి వచ్చి చాలెంజ్లు విధిస్తున్నారు.. ఫోటోగ్రాఫర్లుగా అవతారమెత్తి ఎక్కడబడితే అక్కడ ఫోటోలు తీసి అడ్డదిడ్డంగా చాలాన్లు వేయడం పోలీసుల పరిపాటిగా మారింది. టార్గెట్ల పేరుతో వాహనానికి చాలానే వేయాలో తెలియక పోలీసులు టార్గెట్ పూర్తి చేయడం కోసం కాలనీలలోకి వచ్చి ఫోటోలు తీసి చాలన్లు విధిస్తున్నారని వాహనాదారులు మండిపడుతున్నారు. చాలన్లు మెసేజ్లు వచ్చేదాకా తెలవడం లేదనీ . ట్రాఫిక్ సమస్యలు పట్టవు కానీ చాలాన్లు విధించడం తెలుసా...? అంటూ వాహనదారులు విమర్శిస్తున్నారు. నిబంధనలు గాలికి... చాలాన్లే ముఖ్యం అన్న విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారు... చాలన్ లు విధించాలంటే ఏఎస్ఐ స్థాయి అధికారి ఉండి వాహనాలను ఆపి వారి వద్ద డ్రైవింగ్ లైసెన్స్ ,ఆర్ సి , ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ పరిశీలించి ఒకవేళ లేకపోతే చాలాన్లు వేసేవారు... కానీ వాటికి స్వస్తిపలికి కానిస్టేబుల్ లకు సెల్ ఫోన్లు కెమెరాలు ఇచ్చి అడ్డగోలు చాలాన్లు విధించే ఫోటోగ్రాఫర్ గా తయారయ్యారని ధ్వజమెత్తుతున్నారు. ఇలా అయితే ప్రభుత్వ నీకి చెడ్డ పేరు తోపాటు చాలాన్ల ప్రభుత్వంగా మూటగట్టుకుంటుంది... ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా కాలనీలాలకు వచ్చి ఫోటోలు తీసి చాలండ్లు విధించే ప్రభుత్వంగా.. మూటకట్టుకోలేదని అది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెందుతుందని వాహనదారులు ఘాటుగానే విమర్శిస్తున్నారు , ప్రధానంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ లో కాలనీలలోకి వచ్చి ఇండ్ల ముందు ఆపు కున్న వాహనాదారులను ఫోటోలు తీసి చాలన్లు వేస్తున్నారని కాలనీల ప్రజలు మండిపడుతున్నారు.. ఇదేమి ప్రభుత్వం బాబు.. ఇదేం పోలీసులు అంటూ... బెంబలెత్తుతున్నారు. నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎక్కడినుండి ఈ చాలన్ వచ్చిందని చూసుకుంటే ఫలానా ఏరియా అని మాత్రమే సమాచారం ఉంటుంది పలానా కాలనీ అని రాయడం లేదు ఎందుకంటే కాలనీలలో వెళ్లి తీస్తే హక్కు పోలీసులకు నిబంధన లేదు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు వీరి చాలన్లను గమనించి ఎక్కడ తీస్తున్నారు. ఏ ప్రాంతము ఏ కాలనీ అని స్పష్టంగా అడగండి అంటూ వాహనదారులు సూచిస్తున్నారు. ఇలా ఎలా పడితే అలా నిబంధనలకు వివిధంగా చాలాన్లు వేస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనల ప్రకారమే చాలాన్లు విధిస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. తమకు కెమెరాలు ఇచ్చారు కదా సెల్ ఫోన్ల ద్వారా తీయొచ్చు కదా అనుకోని ఎట్లా పడితే అట్లా చాలాన్ ల మీదా చాలాన్ లు విధిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్న ఆలోచనలు కూడా మర్చిపోయారా...? అంటూ కొంతమంది వాహన దారులు వాపోతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గమనించి పోలీసులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆరోగ్య సేవల బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ పి. ప్రావీణ్య.

- 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశం.
- జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.








**సంగారెడ్డి జిల్లా నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**


సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్ల పరిమాణం, పారిశుద్ధ్యం,సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది.భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ - శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రి, పటాన్చెరు ఏరియా హాస్పిటల్, నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్,సదాశివ్ పేట సిహెచ్సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్క్స్ నగర్ U-PHC, ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు. CRM బృందానికి టీమ్ లీడర్గా ప్రాంతీయ డైరెక్టర్, ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ శాఖ,( తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ) డాక్టర్ అనురాధ మేడోజు వ్యవహరించారు. సభ్యులుగా డాక్టర్ సంతోష్ నాయక్ - PPP కన్సల్టెంట్, SHSRC డాక్టర్ రంజన్ దాస్ - AYUSH ప్రతినిధి, హైదరాబాద్ డాక్టర్ కవిత చౌదరి – సీనియర్ కన్సల్టెంట్, NUHM, MOHFW అరుణ్ శర్మ %-% ఫైనాన్స్ కన్సల్టెంట్, ఆర్టి నరేడా – కన్సల్టెంట్, IDSP, NCDC డాక్టర్ పర్వీన్ సుల్తానా – సీనియర్ మెడికల్ ఆఫీసర్ హైదరాబాద్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ , డిసిహెచ్ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు తరగతి వారిగా కనీస సామర్థ్యాలు రావాలి.

## - ఎన్.శంకర్,మండల విద్యాధికారి,

**సదాశివపేట నంబరాలు తెలుగు వెలుగు ప్రతినిధి**





సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలు నందికంది మరియు గొల్లగూడెం పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. నందికంది ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు గణితంలో తరగతి చతుర్విధ ప్రక్రియలు మరియు కొన్ని వ్రాత లెక్కలు చేయించడం జరిగిందని విద్యార్థులు చాలా బాగా చేసినారని హెచ్.ఎం మరియు టీచర్స్ ను అభినందించడం జరిగిందని తెలిపారు. గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని, తరగతిలో బాగా చదవగలిగే విద్యార్థులనుగుర్తించి, చదువులో వెనుకబడి విద్యార్థులను కలిపి గ్రూపులుగా చేసి కనీస సామర్థ్యాలు అందరు విద్యార్థులకు వచ్చే విధంగా చూడాలని తెలపడం జరిగిందన్నారు. ఇదేవిధంగా మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు తరగతివారీగా కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా టీచర్స్ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు బసవయ్య,భానుప్రకాష్, టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ఫతేనగర్లో వైభవంగా శ్రీ సంతోషిమాత అయ్యప్ప స్వామి పునఃప్రతిష్ఠ ఉత్సవ ఊరేగింపు....

- స్వంత ఖర్చుతో మహెూత్సవాన్ని ఘనంగా జరిపించిన కంచి మహేందర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఫతేనగర్ పైప్లైన్ రోడ్ పరిధిలోని శ్రీ శ్రీ సంతోషిమాత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ మహెూత్సవాల లో భాగంగా దేవతల అలంకార రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.ఈ మహెూత్సవానికి దాతగా, నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న కంచి మహేందర్ స్వయంగా అన్ని ఏర్పాట్లను తానే భరించడం విశేషం. భక్తుల సౌకర్యం కోసం బాధ్యతను తీసుకుని ఏ విషయంలోనూ రాజీ పడకపోవడం స్థానికంగా ప్రశంసల పర్వాన్ని తెచ్చింది. డప్పులు, భజన బృందాలు, మేళ తాళ ధ్వనులతో కూడిన ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు చేశారు. రథంపై వివిధ అలంకార విరాజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వీధి భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవాలయం అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండే మహేందర్ పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేయడం నాకు గౌరవం అని భావోద్వేగంగా కంచి మహేందర్ తెలియజేశారు.జీర్ణోద్ధారణ పనులు పూర్తయ్యాక పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు కూడా మరింత వైభవంగా చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.భక్తి, సేవ, సనాతన సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రతిష్ఠ మహెూత్సవ ఊరేగింపు ఫతేనగర్కు కొత్త ఊపునిచ్చింద నీ స్థానికులు పేర్కొంటున్నారు. భక్తి కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి సేవలు అందిస్తున్న దాత కంచి మహేందర్ సేవా తపస్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుందనీ వారు తెలిపారు.

# సైబర్ జాగ్రుకత దివాస్-జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు..

- సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు..
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఐపిఎస్ ఆదేశాలనుసారం






**సంగారెడ్డి జిల్లా నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**
వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో వివిధ రకాల ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో భారత్ డైనమిక్ గ్రౌండ్ వాకర్ కు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇస్మాయిల్ ఖాన్ పేట విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ముఖ్యమైన అంశాలు:
నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు (వ్యాపార పెట్టుబడి మోసం)
పార్ట్‌టైమ్ ఉద్యోగాల మోసాలు (పెట్టుబడి మోసం)
ఏపీకే ఫైల్స్/తెలియని లింకుల ద్వారా మోసం
డిజిటల్ అరెస్ట్ (ఆన్‌లైన్ బ్లాక్‌మెయిల్ మోసం)
అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు.ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు.అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్యయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, apk ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in ) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ D4C, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరిక....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బిజెపి నాయకురాలు ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి జూపల్లి కృష్ణారావు సాదరంగా ఆహ్వానించారు.జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం మహిళా శక్తి ప్రతిఫలంగా నిలవాలనీ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ మరియు సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీత, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, అందుకే ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం సమృద్ధి కలిగించే పథకాలను అమలు చేస్తోంది అని పేర్కొన్నారు.

# పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలపై అవగాహనకై పాశమైలారం పారిశ్రామిక వాడలోని అపియోరియా ఫార్మా యూనిట్-V ప్రైవేట్ లిమిటెడ్ లో "మాక్ డ్రిల్"







- సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎన్‌డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు నిర్వహణ బృందం), శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహణ.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎన్‌డీఆర్ఎఫ్ శాఖల సమన్వయంతో అపియోరియా ఫార్మా కంపెనీలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని, పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన తక్షణ చర్యలు, సిబ్బంది సురక్షితంగా బయటపడే మార్గాలు, రక్షణ బృందాల సమన్వయం వంటి అంశాలపై జాతీయ విపత్తు నిర్వహణ బృందం ద్వారా ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించడంజరిగిందన్నారు. పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి సేఫ్టీ నియమాలను పాటించడం అత్యంత కీలకం అన్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఈమాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ అధికారులు, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, ఎ.ఆర్ డిఎస్పీ నరేందర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, లాలునాయక్, పరిశ్రమల శాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# "వందేమాతరం" సామూహిక గీతాలాపన

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**
మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయల ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్, గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉదయం 10 గంటలకు వందేమాతర గేయాన్ని ఆలపించాలని సూచించారు.ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగావందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు , వివరాలను అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.

# జూబ్లీహిల్స్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా రోడ్ షో...

- రోడ్ షో లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గురువారం సాయంత్రం విజయ సంకల్ప రోడ్ షో సైట్ 3, వీకర్ సెక్షన్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. రోడ్ షోను విజయవంతం చేయడానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వారి శక్తికేంద్రం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పాలనకు బలపరచాలని ప్రజలను కోరారు. ప్రజల అభ్యున్నతికి, తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనకు బీజేపీనే ప్రత్యామ్నాయం అని, కేంద్రం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి అభివృద్ధి, పారదర్శకతకు చేస్తున్నారని ఓటు వేయాలని, దీపక్ రెడ్డి విజయం బీజేపీ బలోపేతానికి దారితీస్తుందని అన్నారు.
రోడ్ షోలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని "జై బీజేపీ", "జై మోదీ", "దీపక్ రెడ్డిని గెలిపిద్దాం" అంటూ నినాదాలతో మార్మోగించారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్ (DCRB) ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

- రికార్డ్స్ మెంటేనేన్స్, కేసుల దర్యాప్తు లోఎస్.హెచ్.ఓ లకు సూచనలు,మరియు సాంకేతిక వినియోగంపై సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించాలి..
- క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది పని తీరు బాగుంది.. : జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.








**రంగారెడ్డి జిల్లా నవంబర్ 6 తెలుగు వెలుగు ప్రతినిధి**
వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 06.11.2025 నాడు జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్ ను సందర్శించిన జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ కి డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.అనంతరం డీసీఆర్బీ కార్యాలయాన్ని పర్యాయవేక్షిస్తూ.. రికార్డ్ లను తనిఖీ చేశారు. జిల్లాలో నమోదైన ప్రతికేసును ఎప్పటికప్పుడు రికార్డ్ లో అప్డేట్ చేస్తూ, ఇన్వెస్టిగేషన్ లో ఎస్.హెచ్.ఓ లకు తగిన సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అవసరాన్ని బట్టి వివిధ కేసులల్లో అడ్వయిజరీ మెమో లను ఇస్తూ.. నాణ్యమైయన ఇన్వెస్టిగేషన్ చేసేవిధంగా చూడాలని అన్నారు. జిల్లాలో వివిధ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఏ ప్రాంతాలలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయని, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగురున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, సంభందిత అధికారులకు తగిన సలహాలు సూచనలు అందించాలని సూచించడం జరిగింది. జిల్లాలో నేర చరిత్ర గల/ హిస్టరీ షీటర్ లపై ప్రత్యేక నిఘా ఉంచేలా ప్రత్యేక సలహాలు సూచనలు అందించాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆపరేషన్ స్మైల్, ముస్కాన్వంటికార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో క్రైమ్ నియంత్రణకు ఎస్ హెచ్ ఓ లకు తగు సలహాలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణలో డీసీఆర్బీ కీలక పాత్ర పోషించాలని అన్నారు.డీసీఆర్బీ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డు ప్రకటిస్తూ డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐ లను, సిబ్బందిని ఎస్పి అభినందించారు.ఈ తనిఖీ లలో భాగంగా ఎస్పి వెంబడి అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల జోరు...!!!

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 5**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా గురువారం నాడు నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ, యూసుఫ్ గూడా, ఎల్లారెడ్డిగూడా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఐటీ,పరిశ్రమల గురువారం నాడు శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాదయాత్ర, భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# జహీరాబాద్ వెంకటేశ్వర ఆలయంలో చోరీ










**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 6**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చోరీ జరిగింది. అర్ధరాత్రి దుండగులు ఆలయంలో ప్రవేశించి బంగారం, వెండితో పాటు హుండీలలో భక్తులు సమర్పించిన నగదును దొంగలించారు. అక్కడి నుండి పరారు కావాలనుకున్న దుండగులు బీట్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి నగదు, నగలు వదిలి పారిపోయారు. గురువారం పోలీసులు ఆలయాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ రంగప్రవేశం చేసింది. ఆలయ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ దుండగులు దోచుకున్న నగదు, సొమ్మును పోలీసులను చూసి వదిలి పారిపోయారని, ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జహీరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 07 2025

# రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బందులు జహీరాబాద్ .

**– పి రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థాపకులు**

**జహీరాబాద్ ప్రతినిధి తెలుగు వెలుగునవంబర్ 6 అఖిల్ రిపోర్టర్**

సంగారెడ్డి జిల్లా ప్రజలు రెవెన్యూ శాఖ అధికారుల పనితీరుతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణ పబ్లిక్ ప్రజల చిన్నచిన్న పనులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేస్తున్నారు. ప్రధానంగా సర్వే నంబర్ వివిధ భాగాలలో బై వన్ బై టు పెట్టి అనేకమంది పట్టేదారులు ఉన్నప్పటికీ సాధారణంగా సర్వేనెంబర్ బై వన్ పై కేసు పడితే మొత్తం సర్వే నంబర్ కి హెూల్డ్ లో పెట్టడమే కాకుండా మొత్తం సర్వే నంబర్ పైన కేసు ఉందని అధికారులు తెలుపుతున్నారు బై సర్వే నంబర్ పైన కేసుంటే వివిధ పట్టేదారులది ఏం తప్పు ఈ చిన్న సమస్యను పరిష్కరించలేక పోతుంది రెవెన్యూ అధికారులు

ప్రోహిబిటేడ్ ఉంది అని లక్షలు డిమాండ్ చేస్తున్నారు ఈ వ్యవస్థ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడమే కాకుండా ఇలాంటి సమస్యను వెంటనే



పరిష్కరించాలి అని ఆదేశాలు ఇయ్యాలి, సర్టిఫికెట్లు, ఆదాయ ధృవపత్రాలు, కులం సర్టిఫికెట్లు, మ్యుటేషన్ వంటి పనులు చేయించుకోవడానికి ప్రజలు అధికారులు వద్దకు పలుమార్లు వెళ్లినా సరైన స్పందన లేకుండా ఫైళ్ళు టేబుళ్లపై దుమ్ము పట్టేలా పెడుతున్నారు. పనులు పూర్తవ్వక ప్రజలు చెప్పులు అరిగిపోయేంతవరకు కార్యాలయాలు తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నిర్లక్ష్య వైఖరి వల్ల పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రెవెన్యూ శాఖలో అవినీతి, ఆలస్యాలను ఆపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట, నవంబర్**




గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఊరికి మంచి పేరు తీసుకురావాలని సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. గురువారం శ్రీరాములపల్లి గ్రామంలోని యువకులకు వాలీబాల్, నెట్ బహూకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలతో పాటు చదువులోనూ ముందుకు సాగి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సలీం, గ్రామ యువకులు రాకేష్, వరుణ్, నాగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీమల భయంతో వివాహిత సూసైడ్

**తెలుగు వెలుగు నవంబర్ 6.**



అమీన్ పూర్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పిఎస్ మంగళవారం సాయంత్రం 05:30 గంటల సమయంలో అమీన్ పూర్ పరిధిలోని, నవ్య హెూమ్స్ నందు ఒక వివాహిత ద్యావనపెల్లి మనిషా(25) చీమలకు భయపడి(మైర్మేకోఫోబియా) ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని చనిపోయింది. 2022 సంవత్సరంలో మనీషాకి మంచిర్యాలవాసి అయిన చిందం శ్రీకాంత్ (35) అను వ్యక్తితో వివాహం జరిగినది. వారికి ఒక కూతురు అన్విక(3), రెడున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరిత్యా భార్య భర్తలిద్దరూ అమీన్ పూర్ కి వచ్చి నవ్య హెూమ్స్ నందు నివాసం ఉంటున్నారు. అయితే మనిషాకి చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం. మంగళవారం ఉదయం భర్త డ్యూటీకి వెళ్లాడు సాయంత్రం 05:30 సమయంలో భర్త ఇంటికి వచ్చి చూసేసరికి మెయిన్ డోర్ లోపలి నుండి గడి పెట్టి ఉండడంతో చుట్టుప్రక్కలవారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా మనీషా ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నది.

## ముగ్గురు కూతుళ్లు మృతి. పరిహారం అందజేత

**తెలుగు వెలుగునవంబర్ 6.**



బస్సు ప్రమాదంలో మరణించిన ముగ్గురు అమ్మాయిల (తనూష, సాయి ప్రియ, నందిని) తండ్రి ఎల్లయ్యను మనోహర్ రెడ్డి పరామర్శించారు. రూ.7 లక్షల చొప్పున రూ.21 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ క్రమంలో తండ్రి తన కూతుళ్లను గుర్తు చేసుకుంటూ రోదించారు. 'నా రెండో కూతురు ఉద్యోగం చేస్తూ నెలకు రూ.60వేలు సంపాదించేది. ఇప్పుడు ముగ్గురు కూతుళ్లు నాకు పంపిన జీతమా ఇది?' అంటూ గుండెలు బాదుకున్నారు

## మల్యాలలో యువకుడి ఆత్మహత్యాయత్నం

**తెలుగు వెలుగు / మల్యాల నవంబర్06**



జగిత్యాల జిల్లా మల్యాల మండల పోలీస్ స్టేషన్ వద్ద గేట్ గోడ ఎక్కి ఒంటిపై ఎం డీ అఖిల్ అనే యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. అతని తల్లి ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం సంబంధించి, అఖిల్ తల్లి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సంగారెడ్డి పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్

**తెలుగు వెలుగునవంబర్ 6.**



అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించేందుకు పాశమైలారంలోని అఫియోరియా ఫార్మా-5 పరిశ్రమలో గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. జాతీయ విపత్తు నివారణ సంస్థ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై కార్మికులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పరిశ్రమల్లోనూ కార్మికుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

**తెలుగు వెలుగు తాడ్వాయి**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన గండిరాజు కుమారుని వివాహ వేడుక హనుమకొండలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆమె, సమాజానికి ఆదర్శ దంపతులుగా నిలవాలని, పరస్పర గౌరవం, ప్రేమతో జీవించాలని ఆశీర్వచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మార్వో

**తెలుగు వెలుగుకే యాదయ్య జిల్లా**




మునిపల్లి మండలం కంకోల్ గ్రామకంఠంలో మూడు ఎకరాల 16 గుంటల భూమి రోడ్డు కు అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో చర్చి ఎస్సి హాస్టల్ విద్యుత్ ఉపకేంద్రం బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ఉందని స్థానిక ఎమ్మార్వో గంగ భవాని తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వ భూమిలో కొంతమందికి పొజిషన్ సర్టిఫికెట్ ఉన్నాయని ఉన్నవారిని గ్రామ వాలనాధికారి గారికి పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఎమ్మార్వో తెలియజేశారు మిగతా పొజిషన్ సర్టిఫికెట్స్ లేనివారికి ఎన్ఫోర్స్మెంట్ ద్వారా నోటీసులు ఇస్తామని ఎమ్మార్వో . తెలుగు వెలుగు ప్రతినిధికి వివరణ తెలియజేశారు

## ఆదమరిస్తే అధోగతే..''సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం''..!

**హద్నూర్ ఎస్సై సుజిత్ హెచ్చరిక**

**తెలుగు వెలుగునవంబర్ 6. కె.యాదయ్య**



సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా దూసుకుపోతున్న తరుణంలో.. ప్రధానంగా యువత సైబర్ నేరాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం ఆదమరిచిన అధోగతి పాలవ్వడం తప్పదని హద్నూర్ ఎస్సై సుజిత్ హెచ్చరించారు. గురువారం మండలంలోని గణేష్ పూర్ గ్రామ శివారులోని ఓ అంతర్జాతీయ ప్రవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంలో శరవేగంగా దూసుకుపోతున్న తరుణంలో.. చరవాణి వాడకాన్ని తగ్గించాలని, ఇష్టారీతిగా గంటల తరబడి సెల్ ఫోన్ వాడకం ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని, ప్రధానంగా విద్యపై ప్రభావం చూపనుందని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## . జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**తెలుగు వెలుగునవంబర్ 6.**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని ఫాతిమా నగర్ , న్యూ సుల్తాన్ నగర్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు .

## ఆ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపండి: తుమ్మల

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6**



ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఎటపాక, పురుషోత్తపట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని ఆయన కోరారు. ఆ ఐదు గ్రమాల ప్రజల తీరని వెతలు తీర్చేల రెండు రాష్ట్రాల సీఎంలు చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏపీలో జిల్లాల పునర్విభజన జరుగుతున్న తరుణంలో ఈ లేఖ ప్రాధాన్యత సంతరించుకుంది.

## టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నికలు

**– అధ్యక్షుడిగా భూక్యా సిద్దు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక**

**తెలుగు వెలుగు హనుమకొండ**



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ) హనుమకొండ జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో హరిత కాకతీయ హెూటల్‌లో జరిగిన సమావేశంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా భూక్యా సిద్దు నాయక్ (టుడే ఫ్రీడమ్) ఎన్నిక కావడం గిరిజన జర్నలిస్టులలో ఆనందాన్ని కలిగించింది. గిరిజన జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న సిద్దు నాయక్ నాయకత్వంలో టీడబ్ల్యూజేఏ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం సభ్యుల్లో వ్యక్తమవుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లావుడ్య రాజు నాయక్ (బీఆర్ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ దేవేందర్ నాయక్ (సాక్షి), కోశాధికారిగా భూక్యా శ్రావణ్ కుమార్ (పబ్లిక్ న్యూస్), ఉపాధ్యక్షుడిగా నూనావత్ శ్రీనివాస్ నాయక్ (పబ్లిక్ న్యూస్), సహాయ కార్యదర్శిగా బాదావత్ ప్రదీప్ నాయక్ను ఎన్నుకున్నారు. అలాగే ఆంగోత్ సుధాకర్, బానోత్ అనిల్ నాయక్, లకావత్ సుమన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

## ప్రముఖ వ్యాపారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు,: బిక్కు మల్ల

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6**




పాల్వంచ పట్టణంలో ప్రముఖ వ్యాపారి బిక్కు మల్ల హనుమంతరావు, వారి నాన్న బిక్కు మల్ల రాములు దశ దిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది ములకలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు. బిక్కు మల్ల సుధాకర్,ములకలపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి యూసుఫ్ పాల్గొని వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగినది

## నడిరోడ్డుపై భారీ గుంతలు

**ప్రమాదాల బారిన పడుతున వాహనదారులు**

**అధ్వానంగా నల్లగండ్ల తెల్లాపూర్ రహదారి**

**తెలుగు వెలుగుశేరిలింగంపల్లి, నవంబర్ 6**



నడి రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షం నీరు నిలిచి గుంతలు గు ర్తించలేక వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నా రు. వాహనాలు అదుపుతప్పి పల్టీ కొడుతున్నాయి. ప్రమా దాల బారిన పడి ప్రాణాలు పోతున్నాయి. గుంతల కార ణంగా ట్రాఫిక్ జామ్ జరుగుతుంది. ఇబ్బందికరంగా ఉన్న ఈ రోడ్డు నిర్మించాలని రెండు మున్సిపల్ అధికారులు చు ట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదు. శేరిలింగంపల్లి సరి హద్దు వరకు ఆర్ అండ్ బి నిర్మించాల్సి ఉండగా తెల్లాపూర్ పరిధిలోని రహదారినీ మున్సిపాలిటీ అధికారులు పట్టించు కోకపోవడం వాహనదారులకు శాపంగా మారింది. నల్లగం డ్ల సర్కిల్ నుంచి తెల్లాపూర్ వెళ్లేందుకు ప్రధాన రహదారి రో డ్డు విస్తరణ పనుల పూర్తి అయ్యాయి. శేరిలింగంపల్లి సరి హద్దు వరకు ఆర్ అండ్ బి పరిధిలోకి వస్తుంది. ఆ శాఖ అక్కడి నుంచి తెల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు రోడ్డు నిర్మిం చాలి.. ఈ రెండు శాఖల అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# నందిగామలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



నందిగామ పట్టణం కాకాని నగర్‌ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా మొత్తం 59 మంది లబ్ధిదారులకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో మంజూరైంది కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అవసరంలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా మద్దతు అందించడం ఎంతో సంతృప్తికరమైన విషయం అని పేర్కొన్నారు

# సీసీఐ పత్తి కొనుగోలు పరిమితి ఉపసంహరించాలి

- రైతులకు అన్యాయం జరుగుతోంది
- కెఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకటరాజం

**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 6**




జిల్లాలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోళ్లపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెట్టిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకటరాజం డిమాండ్ చేశారు. హన్మకొండ బాలసముద్రం లోని సంఘం జిల్లా కార్యాలయంలో మునిగాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరాజం మాట్లాడుతూ ు సీసీఐ ఒక ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తినే కొనుగోలు చేస్తామనే నిర్ణయం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ నిర్ణయం వల్ల మిగిలిన పత్తిని రైతులు తక్కువ ధరలకు మద్యదళారీలకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నారాయణ ఈ - టెక్నో స్కూల్ నందు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహణ

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ నందు ప్రిన్సిపాల్ పవన్ కుమార్ వారి ఆధ్వర్యం లో ఘనంగా ఈ - కిడ్స్ యస్.యల్.సి. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ ఆర్. డి . హెడ్ మరియ ప్యాట్రిక్ మరియు కో - ఆర్డినేటర్ హెప్సీబ విచ్చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఏ పాఠశాల లో లేని విధంగా తమ?? పాఠశాల విద్యార్థులకు అర్థవంతమైన రీతి లో యాక్టివిటీస్ ద్వారా తరగతులు నిర్వహించారు విధ్య ను ప్రాజెక్ట్ రూపంలో రూపొందించి దానికి సంబంధించిన సమాచారాన్ని పాఠశాలకు విచ్చేసిన అతిథులకు విధ్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో విధ్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది అందరూ చాలా ఉత్సాహంగా ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు

# కొండగట్టు భక్తులపై అదనపు భారం మోపరాలని ఆలయ అధికారులకు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు / మల్యాల నవంబర్06**



మల్యాల తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో ఒకటైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అర్జిత సేవలు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి ధరలను పెంచవద్దని ఈ దేవస్థానానికి సామాన్యుల భక్తులు వస్తారు కాబట్టి వారి మీద అధిక భారం మోపద్దని భక్తులకు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దు. మొదటగా భక్తులకు కొండగట్టులో మూత్రశాలలు మరియు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి. కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసే ప్రయత్నం చేయాలి. కొండగట్టు అభివృద్ధికి మీరు చేసే ప్రతి పనికి మేము సహకరిస్తున్నాం. కాకపోతే హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ పని చేసిన ఉపేక్షించలేదని ధర నిర్ణయాన్ని వెంటనే ఉపసహరించు కోవాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కొండగట్టు సూపర్డెంట్ సునీల్ రావు మరియు హరినాథ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజులు మల్లేశం. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ .బొట్ల ప్రసాద్. కోన శ్రీనివాస్. మల్లేశం యాదవ్. బండారి రాజు. నీలం రవి. నక్కా ఆనందం. రాఘవేంద్ర. జిల్లాల రమేష్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రేడింగ్ మోసాల పై అవగాహన





**తెలంగాణ తెలుగు వెలుగు హైదరాబాద్**

సైబర్ జాగరూకత దివస్ - బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, IPO & స్టాక్ ట్రేడింగ్ మోసాలపై మెగా **అవగాహన కార్యక్రమం:** సైబరాబాద్ పోలీసులు 4.8 లక్షల మందికి పైగా ప్రజలను చైతన్యపరిచారు

సైబరాబాద్, నవంబర్ 6, 2025:లి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో "సైబర్ జాగరూకత దివస్" సందర్భంగా నవంబర్ 6న మెగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, IPO, స్టాక్ ట్రేడింగ్ మోసాలు వంటి పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించబడింది. ముఖ్యంగా వృద్ధులు, ప్రైవేట్ ఉద్యోగులు, గృహిణులు వంటి వర్గాలు ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నందున వారికి విస్తృత అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.



**మెగా అవగాహన కార్యక్రమం ముఖ్యాంశాలు:**

సైబరాబాద్ పోలీసులు కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రజలను చైతన్యపరుస్తూ 4.8 లక్షల మందికి పైగా పౌరులను చేరుకున్నారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

? 240 మంది పోలీసు సిబ్బంది

? SCSC ద్వారా 20 మంది కార్పొరేట్ వాలంటీర్లు

ప్రత్యేక అవగాహన ప్రసంగం:

సైబర్ క్రైమ్ DCP శ్రీమతి సాయి శ్రీ గారు 93.5 రెడ్ ఎఫ్‌ఎం రేడియోలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ, ఇటీవల నకిలీ ట్రేడింగ్ యాప్స్, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

**ముఖ్య సూచనలు:**

**- అసాధ్యమైన లాభాలను వాగ్దానం చేసే పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దు.**
**- రిజిస్టర్ కాని లేదా ధృవీకరించని యాప్‌లు, వెబ్‌సైట్లు ద్వారా పెట్టుబడులు పెట్టవద్దు.**
**- "త్వరగా పెట్టుబడి పెట్టకపోతే అవకాశం కోల్పోతారు" అనే ఒత్తిడికి లోనవ్వవద్దు.**
**- వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులు, ఆహ్వానాలను నమ్మవద్దు.**
**- ప్రతి ట్రాన్సాక్షన్‌కి వేరే వేరే బ్యాంక్ అకౌంట్ నంబర్‌లు అడిగితే, అది మోసం అని గుర్తించాలి.**




ఈ సందర్భంగా డిసిపి.. ప్రజలకు "పెట్టుబడి పెట్టేముందు ఆలోచించండి, ధృవీకరించండి, అనుమానం ఉంటే వెంటనే నివేదించండి" అని పిలుపునిచ్చారు.

**అవగాహన కార్యక్రమాలు**

**41 విద్యాసంస్థలు**
**18 పార్కులు**
**5 రెసిడెన్షియల్ కమ్యూనిటీలు**
**4 కార్పొరేట్ సంస్థలకు అవగాహన కల్పించడం జరిగింది.**

అదనంగా, హై రిస్క్ గ్రూపులకు ప్రత్యేక సెషన్‌లు నిర్వహించి, సైబర్ మోసాల నివారణ పద్ధతులు, రిపోర్టింగ్ విధానాలు వివరించారు.

**మెట్రో రైల్ సహకారం:**

సైబరాబాద్ పోలీసులు మెట్రో రైల్‌తో భాగస్వామ్యం చేసి, రైలు ప్రయాణికులు మరియు ప్రజల్లో ఒక లక్ష మందికి పైగా అవగాహన కల్పించారు.

సహకారం అందించిన అధికారులు:

ఈ కార్యక్రమానికి ACP సైబర్ క్రైమ్స్ రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, అలాగే SCSC సీనియర్ మేనేజర్ భాను మూర్తి సహకరించారు. రాజేంద్రనగర్, మాధాపూర్ DCP లు కూడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీసులు భవిష్యత్తులో కూడా ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని నెలకొల్పేందుకు కట్టుబడి ఉన్నారు.

**బి. సాయి**
**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,**
**సైబర్ క్రైమ్స్, సైబరాబాద్.**

# న్యాయవాదులకు ఐదు రోజులుగా మీడియేషన్ తరగతులకు హాజరైన న్యాయవాదులు

**ఆర్మూర్, తెలుగు వెలుగు నవంబర్ (06)**



నిర్మల్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఐదు జిల్లాల న్యాయవాదులకు ఐదు రోజులుగా మీడియేషన్ శిక్షణ తరగతులకు హాజరై నిర్మల్ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి యస్. శ్రీవాని చేతులమీదుగా ప్రశంశా పత్రాన్ని ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్ అందుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి రాధిక పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో ఉపాధి నిండాలి..

- ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్.. కొమ్మిశెట్టి విజయ.

**గంభీరావుపేట నవంబరు 6 తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల ఎగువ మానేరులో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత చేప పిల్లల కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, జిల్లా మత్స్యకారుల అధికారి, సౌజన్య, ఎమ్మార్వో మారుతి రెడ్డి, మత్స్యకారుల చైర్మన్ చొప్పరి రామచంద్రం, చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు, మార్కెట్ చైర్మన్, కొమ్మిశెట్టి విజయ , ఎమ్మార్వో మారుతి రెడ్డి, మత్స్యకార జిల్లా చైర్మన్ రామచంద్రం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత చేప పిల్లల కార్యక్రమంలో జిల్లాలో మొత్తం ఒక కోటి 40 లక్షలు చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా, మండల కేంద్రంలోని ఎగువ మానేరు లో 10 లక్షల 50 వేల చేప పిల్లలను గురువారం రోజుపంపిణీ చేశారు,

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

- జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 06**

మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

**తెలుగు వెలుగుములుగు**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన గండిరాజు కుమారుని వివాహము హనుమకొండలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి సమాజానికి ఆదర్శ దంపతులుగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొన్నారు వీరితోపాటు తోట సత్యం కల్తి నారాయణ లోడారి కృష్ణమూర్తి సావిత్రి మహేశ్వర చారి అప్పాజీ భగవాన్ టెక్కెర్ల శ్రీను రహమాన్ బజాజ్ భాష రావు కామరాజు బతుకమ్మ ఇందారపు వీరన్న తల్లెడ లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు అంకులిత దీక్షతో పని చేయాలి

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**టీజీ జెన్కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షునిగాఎన్నికైన వై. వెంకటేశ్వరరావు**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6**

విద్యుత్ ఉద్యోగులు అంకురితదీక్షతో పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్ కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ ( టీజీ జెన్కో ) రాష్ట్ర కార్యవర్గానికి పాల్వంచకు చెందిన వై. వెంకటేశ్వరరావు (వై. వి.) (రిటైర్డ్ ఏ డి ఈ ) ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్. సీతారాంరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ గా ఎస్. రాంచంద్రరావు, ఉపాధ్యక్షునిగా ఎం. నాగ శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా ఎస్. రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.నరేందర్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. సురేంద్రా చారి, కేటీపీస్ 7వ దశ జోనల్ సెక్రటరీగా డి. శ్యాం సుందర్ రావు,ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# గురుకుల పాఠశాలలో అకస్మాత్తుతనికి..

**గంభీరావుపేట నవంబరు 6 తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం అకస్మాత్తుగా తనిఖీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ ఎమ్మార్వో మారుతి రెడ్డి గురువారం రోజు తనిఖీ చేశారు, పిల్లలకు మధ్యాహ్న భోజనం పిల్లలకు సరిగా అందిస్తున్నారా లేదా అని అకస్మాత్తుగా తనిఖీ చేపట్టారు

**వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో మారుతి రెడ్డి,,**

గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో మారుతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ పరిశీలించారు, ధాన్యం మ్యాచరు వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా చూడాలని, త్వరగా త్వరగా కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, ఎమ్మార్వో మారుతి రెడ్డి, డైరెక్టర్, రాజనర్సు, రాజు గౌడ్, రాజమల్లు, తదిత రైతులు పాల్గొన్నారు

# నందిగామలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

నందిగామ పట్టణం కాకాని నగర్‌ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం



ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా మొత్తం 59 మంది లబ్ధిదారులకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో మంజూరైంది కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమినేతలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అవసరంలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా మద్దతు అందించడం ఎంతో సంతృప్తికరమైన విషయం అని పేర్కొన్నారు

# సీసీఐ పత్తి కొనుగోలు పరిమితి ఉపసంహరించాలి

- రైతులకు అన్యాయం జరుగుతోంది
- కెఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకటరాజం

**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 6**

జిల్లాలో రైతులు పండించిన పత్తి పంట కొనుగోళ్లపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెట్టిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకటరాజం డిమాండ్ చేశారు. హన్మకొండ బాలసముద్రం లోని




సంఘం జిల్లా కార్యాలయంలో మునిగాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరాజం మాట్లాడుతూ ు సీసీఐ ఒక ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తినే కొనుగోలు చేస్తామనే నిర్ణయం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ నిర్ణయం వల్ల మిగిలిన పత్తిని రైతులు తక్కువ ధరలకు మద్యదళారీలకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నారాయణ ఈ - టెక్నో స్కూల్ నందు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహణ

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ నందు ప్రిన్సిపాల్ పవన్ కుమార్ వారి ఆధ్వర్యం లో ఘనంగా ఈ - కిడ్స్ యస్.యల్.సి. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ ఆర్. డి . హెడ్ మరియు ప్యాట్రిక్ మరియు కో - ఆర్డినేటర్ హెప్సీబ విచ్చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఏ పాఠశాల లో లేని విధంగా తమ?? పాఠశాల విద్యార్థులకు అర్ధవంతమైన రీతి లో యాక్టివిటీస్ ద్వారా తరగతులు నిర్వహించారు విధ్య ను ప్రాజెక్ట్ రూపంలో రూపొందించి దానికి సంబంధించిన సమాచారాన్ని పాఠశాలకు విచ్చేసిన అతిథులకు విధ్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో విధ్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది అందరూ చాలా ఉత్సాహంగా ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు

# కొండగట్టు భక్తులపై అదనపు భారం మోపరాలని ఆలయ అధికారులకు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు / మల్యాల నవంబర్06**



మల్యాల తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో ఒకటైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అర్జిత సేవలు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి ధరలను పెంచవద్దని ఈ దేవస్థానానికి సామాన్యుల భక్తులు వస్తారు కాబట్టి వారి మీద అధిక భారం మోపద్దని భక్తులకు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దు. మొదటగా భక్తులకు కొండగట్టులో మూత్రశాలలు మరియు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి. కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసే ప్రయత్నం చేయాలి. కొండగట్టు అభివృద్ధికి మీరు చేసే ప్రతి పనికి మేము సహకరిస్తున్నాం. కాకపోతే హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ పని చేసిన ఉపేక్షించలేదని ధర నిర్ణయాన్ని వెంటనే ఉపసహరించు కోవాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కొండగట్టు సూపర్డెంట్ సునీల్ రావు మరియు హరినాథ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ .బొట్ల ప్రసాద్. కోన శ్రీనివాస్. మల్లేశం యాదవ్. బండారి రాజు. నీలం రవి. నక్కా ఆనందం. రాఘవేంద్ర. జిల్లాల రమేష్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య.

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, మేడారం తుడుం దెబ్బ గ్రామ కమిటీ, మేడారం పంట నష్టపరిహార సాధన సమితి ఆధ్వర్యంలో దుగ్గి చిరంజీవి అధ్యక్షతన ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుండి ర్యాలీ నిర్వహించి మేడారం గద్దెల ముందు నష్టపరిహారం చెల్లించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట వేసుకోవద్దని అధికారులు ప్రభుత్వం రైతులకు చెబుతున్నారు గాని నష్టపరిహారం మాత్రం ఇవ్వడం లేదు, పంట నష్టపోయే ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నిర్దిష్టంగా శాశ్వత తరహాలో నష్టపరిహారం ఇవ్వాలని మేడారం జాతరలో శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని, రోడ్డు వెడల్పు కారణంగా నష్టపోతున్న చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని,మేడారంలో 24 గంటల వైద్య సదుపాయం అందించాలని జాతర తర్వాత కూడా రద్దీగా ఉండే ప్రాంతాలలో శాశ్వతమైన టాయిలెట్స్ నిర్మించాలని అదేవిధంగా చుట్టుపక్కన ఉన్న గ్రామాలలో కూడా అభివృద్ధి చేయాలని, తాత్కాలికమైన పనులు నాసిరకమైన పనులు కాకుండా శాశ్వతమైన నాణ్యమైన పనులు చేయాలని మేడారం జాతరకు 300 కోట్లు కేటాయించాలని, జాతర తర్వాత పారిశుద్ధ్య పనులు సత్వరతగా చేయాలని అని అన్నారు ప్రతి సంవత్సరం జాతరకు వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ




శాశ్వతమైన పనులు మాత్రం చేయకుండా నాసిరకమైన పనులు చేసి కాంట్రాక్టర్లు డబ్బులు సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారు అని మండిపడ్డారు, మేడారం తుడుం దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టం అనుమతి లేకుండా ఈ ప్రభుత్వాలు పనులు చేపడుతున్నాయని అదేవిధంగా అవసరం లేని చోట కూడా రోడ్డు అనేది వెడల్పు చేసి చిరు వ్యాపారస్తులకు నష్టం కలిగిస్తున్నారని వాళ్లకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ మన చట్టాల గురించి తెలుసుకొని సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు, మేడారంలో అభివృద్ధి పేరుతో ఆదివాసుల అస్తిత్వం దెబ్బతినేలా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు.

# న్యాయవాదులకు ఐదు రోజులుగా మీడియేషన్ తరగతులకు హాజరైన న్యాయవాదులు

**ఆర్మూర్, తెలుగు వెలుగు నవంబర్ (06)**

నిర్మల్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఐదు జిల్లాల న్యాయవాదులకు ఐదు రోజులుగా మీడియేషన్ శిక్షణ తరగతులకు హాజరై నిర్మల్ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి యస్. శ్రీవాని చేతులమీదుగా ప్రశంశా పత్రాన్ని ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల



శ్రీధర్ అందుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి రాధిక పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో ఉపాధి నిండాలి..

- ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్.. కొమ్మిశెట్టి విజయ.

**గంభీరావుపేట నవంబరు 6 తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల ఎగువ మానేరులో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత చేప పిల్లల కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, జిల్లా మత్స్యకారుల అధికారి,



సౌజన్య, ఎమ్మార్వో మారుతి రెడ్డి, మత్స్యకారుల చైర్మన్ చొప్పరి రామచంద్రం, చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు, మార్కెట్ చైర్మన్, కొమ్మిశెట్టి విజయ , ఎమ్మార్వో మారుతి రెడ్డి, మత్స్యకార జిల్లా చైర్మన్ రామచంద్రం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత చేప పిల్లల కార్యక్రమంలో జిల్లాలో మొత్తం ఒక కోటి 40 లక్షలు చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా, మండల కేంద్రంలోని ఎగువ మానేరు లో 10 లక్షల 50 వేల చేప పిల్లలను గురువారం రోజుపంపిణీ చేశారు,

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

- జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 06**



మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

**తెలుగు వెలుగుములుగు**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన గండిరాజు కుమారుని వివాహము హనుమకొండలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ



వివాహ కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి సమాజానికి ఆదర్శ దంపతులుగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొన్నారు వీరితోపాటు తోట సత్యం కల్తి నారాయణ లోడారి కృష్ణమూర్తి సావిత్రి మహేశ్వర చారి అప్పాజీ భగవాన్ టెక్కెర్ల శ్రీను రహమాన్ బజాజ్ భాష రావు కామరాజు బతుకమ్మ ఇందారపు వీరన్న తల్లెడ లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు అంకురిత దీక్షతో పని చేయాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

టీజీ జెన్కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షునిగాఎన్నికైన వై. వెంకటేశ్వరరావు

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6**



విద్యుత్ ఉద్యోగులు అంకురితదీక్షతో పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్ కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ ( టీజీ జెన్కో ) రాష్ట్ర కార్యవర్గానికి పాల్వంచకు చెందిన వై. వెంకటేశ్వరరావు (వై. వి.) (రిటైర్డ్ ఏ డి ఈ ) ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్. సీతారాంరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ గా ఎస్. రాంచంద్రరావు, ఉపాధ్యక్షునిగా ఎం. నాగ శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ గా ఎస్. రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.నరేందర్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. సురేంద్రా చారి, కేటీపీస్ 7వ దశ జోనల్ సెక్రటరీగా డి. శ్యాం సుందర్ రావు,ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# గురుకుల పాఠశాలలో అకస్మాత్తుతనికి..

**గంభీరావుపేట నవంబరు 6 తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం అకస్మాత్తుగా తనిఖీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ ఎమ్మార్వో మారుతి రెడ్డి గురువారం రోజు తనిఖీ చేశారు, పిల్లలకు మధ్యాహ్న



భోజనం పిల్లలకు సరిగా అందిస్తున్నారా లేదా అని అకస్మాత్తుగా తనిఖీ చేపట్టారు

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో మారుతి రెడ్డి,,

గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో మారుతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ పరిశీలించారు, ధాన్యం మ్యాచరు వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా చూడాలని, త్వరగా త్వరగా కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, ఎమ్మార్వో మారుతి రెడ్డి, డైరెక్టర్, రాజనర్సు, రాజు గౌడ్, రాజమల్లు, తదిత రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు హుస్నాబాద్ విద్యార్థులు

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 6**







ఈ నెల 7 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నారాయణపేట్ జిల్లా కోసిగీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న 69 వ పాఠశాల క్రీడా సమాఖ్య 17 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర ) హుస్నాబాద్ విద్యార్థులు గౌరవేణి రిశ్వంత్ 10 వ తరగతి మరియు ఎండి సానియా 10వ తరగతి విద్యార్థిని లు ఇద్దరు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల పిడి ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. సెప్టెంబర్ 16వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ఈ క్రీడాకారులు చూపిన ప్రతిని బట్టి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవా రెడ్డి క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని అభినందించారు, సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి గారు ఎంఈఓ బండారి మనీలా గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కబడ్డీ కోచ్ కృష్ణ అభినందనలు తెలియజేశారు .

# ఉదయం వాకింగ్ చేసే ప్రజలకు సైబర్ నేరాలపై జిల్లా పోలీసుల అవగాహన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**తెలుగు వెలుగు, రొడ్డ శంకర్,,నవంబర్: 06**



జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం పూట వాకింగ్‌కు వచ్చే ప్రజలను కలుసుకుని,సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీస్ అధికారులు సైబర్ మోసగాళ్లు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా,ఆన్‌లైన్ ట్రేడింగ్,ఫేక్ లింక్స్ ద్వారా మోసాలు చేస్తున్నారని, అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీ, ఆధార్ వంటి సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు.అలాగే, ఎటువంటి సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై దయ చూపాలి..జిల్లా అధికారులకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్

**తెలుగు వెలుగు ,నవంబర్,06**



ప్రభుత్వాలు రైతులపై దయ చూపాలి. జిల్లా అధికారులకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ విజ్ఞప్తి.గత వర్షాలకు వరదల వల్ల రైతులు పంట కొట్టుకుపోయి తీవ్ర నష్టంలో ఉన్నారు.మెంథా తుఫాన్ వర్షాల కారణంగా చేతికందిన పత్తి పంట సైతం తడిసి ముద్దయింది. ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో స్పందించి పత్తి తేమశాతం చూడకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలి. రైతులకు అండగా నిలవాలి. ఎకరానికి 7 క్వింటాళ్లు పత్తి కొనుగోలు నిబంధన కాకుండా గతంలో ఉన్న విధంగా సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి. పత్తికి 10000 మద్దతుగా కల్పించాలి.

# త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి.

**- పరండోలి ముఖధంగూడా గ్రామాలకు**

**తెలుగు వెలుగు రొడ్డ శంకర్, నవంబర్ :06**



కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం పరందోలి,ముఖదంగూడ గ్రామపంచాయతీలోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి. జిల్లా విద్యుత్ శాఖకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ విజ్ఞప్తి.తమ గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ముఖదంగూడా, పరండోలి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంట పొలాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేక కేవలం వర్షాధారం పైనే వ్యవసాయం చేస్తూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాలలో విద్యుత్ స్తంభాలపై తీగలు వేలాడుతున్న విషయం అధికారులకు చెప్పిన స్పందించడం లేదని తద్వారా గ్రామంలో విద్యుత్ తీగలు గాలి దుమారంతో ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక మండల,జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ గ్రామాల విద్యుత్ తీగలను సరిచేయాలని మరియు గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

# సింగరేణిలో 12న మెగా జాబ్ మేళా

**- యువత సద్వినియోగం చేసుకోవాలి**

**- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి**

**- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి**

**- హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి**

**- కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6**



కొత్తగూడెం నవంబర్ 6( ):: సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్ధికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఓ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు.

# జిల్లా ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష

**- జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం**

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 6**



కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది.ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా. గురిందర్ బీర్ సింగ్ అడ్వైజర్ సీపీసీ పిఎచ్సీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా%-%శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ,వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది.సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి (జీజీఎచ్ ) కొత్తగూడెం, ఎంసీఎచ్ ఈ.రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్‌పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది.

బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ కార్తీకమాస దీపోత్సవం

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 6**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో గురువారం నాడు కార్తీక మాస దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో ప్రజలకు మరియు ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాన్ని వివిధ రకాలైన ఉత్సవాల పేరిట జరుపుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. కార్తీక మాసంలో చన్నీటి స్నానం, శాఖాహార భోజనం, పోషకాలతో కూడిన ఉసిరికాయను సేవించడం, ఉసిరి మరియు తులసి మొక్కలు నాటడం మొదలగునవి జరుపుకుంటారని తెలుపుతూ ఇవన్నీ కూడా ఆరోగ్యానికి కారణం అవుతాయని తెలిపారు. చలికాలంలో వచ్చే అనేక రోగాలను ఉసిరికాయను తినడం ద్వారా తొలగించుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు రంగవల్లులలో దీపాలను పెట్టి చేసిన అలంకరణ పలువురుని ఆకర్షించింది. విద్యార్థులంతా కళాశాల ప్రాంగణంలో ఉసిరి మొక్కలు నాటడం జరిగింది.

# బస్సు ప్రమాద బాధిత సేవల్లో 108 సిబ్బంది సేవలు భేష్

**- 108 అంబులెన్స్ సిబ్బందిని అభినందించిన 108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్.**

**తెలుగు వెలుగు నవంబర్ 06**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు వైద్య సేవలు అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కరీంనగర్ జిల్లా 108 సిబ్బందిని కరీంనగర్ 108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ లో అంబులెన్స్ సిబ్బందిని కలిసి వారిని అభినందించారు. మంగళవారం రోజు ఉదయం తిమ్మాపూర్ మండలం రేణిగుంట దగ్గర జరిగినటువంటి బస్సు మరియు ట్రాక్టర్ యాక్సిడెంట్లో వెంటనే స్పందించిన 5 అంబులెన్స్ లలో సుమారుగా 25 మందిని సురక్షితంగా తరలించిన ఐదు అంబులెన్సుల సిబ్బందిని అభినందించారు. అత్యవసర పరిస్థితులలో 108 సిబ్బంది పాత్ర చాలా కీలకమైనది అని అన్నారు . గత వారం రోజులుగా జరుగుతున్నటువంటి రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నందున ముందు కూడా జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ రెండు నెలలు ఆస్తమా మరియు గుండెకు సంబంధించిన కేసులు ఎక్కువగా ఉంటాయని ఆయన అంచనా వేసి అంబులెన్స్ లో ఆక్సిజన్ అనేది ఉండే విధంగా చూసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు తీవ్రంగా గాయపడిన వ్యక్తులకు ప్రథమ చికిత్స తప్పకుండా అంబులెన్స్ లో ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ, అనారోగ్య బాధిత దళిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- అల్లం బాలకిషోర్ రెడ్డి సాయంతో సేవా మానవత చాటిన కాంగ్రెస్ నాయకులు**


**తెలుగు వెలుగు : గీసుకొండ, నవంబర్ 6:**



గీసుకొండ గ్రామానికి చెందిన సారంపల్లి గోపాల్ రెడ్డి మరణించారని తెలుసుకొని ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన దౌడు రఘు (S/O ఎల్లస్వామి) బ్రెయిన్ సర్జరీ కారణంగా అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని ప్రజా సేవకుడు, పేదల మిత్రుడు అల్లం బాలకిషోర్ రెడ్డి తరపున ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి రూ.5,000/-, అనారోగ్యంతో ఉన్న రఘుకి రూ.5,000/- చొప్పున మొత్తం రూ.10,000/- నగదు సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగొని రాజ్‌కుమార్, అల్లం మర్రెడ్డి, రడం భరత్, పిఎసిఎస్ రడం శ్రీధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు, కోల కుమారస్వామి, మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి, దొనికేల రాములు, రామా కుమారస్వామి, రాగిరి రాజేందర్, మంద అనిల్, ఎండీ షరీఫ్, కోట ఐలయ్య, దౌడు రాంబాబు, మేకల బాబు, సరంపెల్లి రాజిరెడ్డి, చాపర్తి రాజు, దౌడు ఉప్పలయ్య, మేకల దయాకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అల్లం బాలకిషోర్ రెడ్డి సేవా తత్వాన్ని ప్రశంసిస్తూ ఆయన పేదల పట్ల చూపుతున్న మానవతా దృక్పథాన్ని అభినందించారు.

# డాక్టర్ సంపత్ బెనర్జీ శ్రీ రమ్య వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్న పులి సంపత్ బెనర్జీ వివాహ వేడుక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తదుపరి కూటమి నేతలతో కలిసి సంపత్ బెనర్జీ శ్రీ రమ్య దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ చైర్మన్ కోగంటి బాబు ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తెదేపా సీనియర్ నాయకుడు కొండూరు వెంకట్రావు పాల్గొన్నరు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 07 2025

# తుపాన్ ప్రభావం తో భారీ వర్షం కురిసి హుస్నాబాద్ పట్టణం నుండి కరీంనగర్‌కు వెళ్లే మెయిన్ రోడ్ లో గుంతలు పడిన రోడ్ ను పరిశీలించడం జరిగింది

- వర్షం తో కొట్టుక పోయిన రోడ్లకు మార్మతులు చేయాలి....
- గుంతలు పడి ప్రమాదకరంగా మారిన రోడ్ల మార్మతుల పై ప్రభుత్వనికి పట్టింపు లేదు...
- గుంతల పడ్డ రోడ్లను పట్టించుకోక పోతే పోరాటం చేస్తాం
- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని





మల్లికార్జున రెడ్డి

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 6**

హుస్నాబాద్ లోగత వారం రోజుల క్రితం మొ%శీ%థ తుపాన్ ప్రభావం తో భారీ వర్షం కురిసి హుస్నాబాద్ ను%శీ%డి కరీంనగర్ కు వెళ్లే మెయిన్ రోడ్ గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే పట్టించుకునే పరిస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు భారీ గుంతలు పడి వాహనదారులు ప్రమాదనికి గురియినా పరిస్థితి లు ఉన్నాయి గుంతలు పడ్డ రోడ్ల కు మార్మతులు చేపట్టాలని అనేక సార్లు మోర పెట్టుకున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లో లేరు కనీసం స్థానిక గౌరవ శాసన సభ్యులు మరియు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రజల ఇబ్బందులు పట్టించుకోవడం లో నిర్లక్ష్యంగా వ్యవరిస్తునట్లు స్వ ష్టంగా కనబడుతుంది గౌరవ మంత్రి వర్యులు నియోజకవర్గం లో నే రోడ్లను పొతే ఇక రాష్ట్రంలో ఏమి పట్టించు కుంటారు అని ప్రశ్నినిస్తున్నాం కనీసం హైదరాబాద్ లో ఉండి అయినా గుంతలు పడ్డ రోడ్లకు మార్మతులు చేపట్టాలని సంబందించిన అధికారులకు ఆదేశాల ఇవ్వాలి కానీ నియోజకవర్గన్ని గాలి వదిలివేసిన ట్టు కనబడుతుంది గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ప్రమాదాలకు గురి అయితే ఎవరు బాధ్యత వహించాలని అడుగుతున్నాం కనీసం ఇప్పటి కైన ప్రజల ఇబ్బందులను గౌరవ మంత్రి పట్టించుకోని గుంతలు పడ్డ రోడ్లకు వెంటనే మార్మతులు చేయి%శీ%చాలని కోరుతున్నాం లేకుంటే ప్రజల పక్షాన నిలపడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తాము అని తెలుపుతున్నాం అయిలేని మల్లికార్జున రెడ్డి

# ఫూట్ బాల్ రాష్ట్ర స్థాయి విజేత ఉమ్మడి మెదక్

**తెలుగు వెలుగునవంబర్ 6. కె. యాదయ్య**



వికారాబాద్లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 బాలికలవిభాగంలో రాష్ట్రస్థాయి ఫూట్ బాల్ పోటీలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు ఉమ్మడి పది జిల్లాల నుంచి వచ్చిన జట్లతో పోటీపడి విజేతగా నిలిచింది. విజయం సాధించిన బాలికల జట్టుకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

# పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం హైవే వద్ద రోడ్డు ప్రమాదం





**తెలుగు వెలుగు వార్త ప్రతినిధి**

పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం హైవే వద్ద కొతగూడెం నుంచి తిరువూరు వైపు వెళ్తున్న కారు డివైడర్ ను ఢీ కొట్టింది ఈ ప్రమాదం లో స్వల్ప గాయలతో బయటపడ్డ ప్రయాణికులు

# సిసిఐ కొనుగోలు విధానాలు సడలించాలి

- తడిచిన మక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్

**తెలుగు వెలుగు వరంగల్, నవంబర్ 6:**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ ధరకు అమ్ముకోవడానికి మార్కెట్లకు తీసుకువస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు సందర్శించారు. జిల్లా కలెక్టర్ ని కలిసి, మార్కెట్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భద్రతా లోపాలు, సదుపాయాల కొరతపై వివరాలతో కూడిన మెమోరాండం అందజేశారు. సంఘ నాయకులు మార్కెట్లో పత్తి ధరలు, కాంటాల పరిస్థితి పరిశీలించారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏనుమాముల మార్కెట్‌కి రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడం, కేవలం ఇన్‌చార్జ్ కార్యదర్శుల ఆధీనంలో నడుస్తుండటమే రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని చూపుతోందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) క్వింటాల్‌కు రూ.8110 మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని నిర్ణయించినా, కొనుగోలు విధానాల కఠినత వల్ల రైతులు లబ్ధి పొందడం లేదని తెలిపారు. అనేక నిబంధనలు పెట్టడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1000 నుంచి రూ.3000 తక్కువకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



**రైతు సంఘం డిమాండ్లు:**

1. పత్తి తేమ శాతం పరిమితిని 12% నుంచి 18%కు పెంచాలి.
2. స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేసి, రైతులు స్వేచ్ఛగా పంట అమ్ముకునే అవకాశం కల్పించాలి.
3. ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితిని రద్దు చేసి పాత పద్ధతిని అమలు చేయాలి.
4. రైతులు పంట అమ్మిన 24 గంటల్లోనే చెల్లింపులు జరగాలి.
5. ఏనుమాముల మార్కెట్లో సెడ్లు నిర్మించి, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలి.
6. తడిచిన పత్తి మరియు మొక్కజొన్నలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.

ఈ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ గారిని కోరింది.

కార్యక్రమంలో పాల్గొన్న వారు:
సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షుడు ఊరటి అంశాలరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బి.రవీందర్, సోమిడ్డి సాంబయ్య, కోశాధికారి సిర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజు రియంబర్స్మెంట్ కోసం నిరసన





**తెలుగు వెలుగు వార్త ప్రతినిది**

మహేశ్వర రెడ్డి పెనుబల్లి పెండింగ్ లో ఉన్న ఫిజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేరశారు

# గాలి పోచమ్మ ఆలయ అభివృద్ధికి జగ్గారెడ్డి విరాళం

**గాలి పోచమ్మ ఆలయ అభివృద్ధికి జగ్గారెడ్డి విరాళం.**

**తెలుగు వెలుగునవంబర్ 6.**



సంగారెడ్డి పట్టణం రాజంపేటలోని శ్రీగాలి పోచమ్మ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయ ప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి) లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ విరాళాన్ని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి శ్రీనివాస్ ద్వారా గాలి పోచమ్మ ఆలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా రాజంపేట గాలి పోచమ్మ ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన టీపీ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో రాజంపేట అభివృద్ధికి జగ్గారెడ్డి సహకారం ఉండాలని తెలిపారు.

# స్నేహిత ద్వారా విద్యార్థులకు ధైర్యం, భరోసా కల్పించాలి

- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే
- షీ టీం ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 06**

స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని, తద్వారా వారిలో ధైర్యం, భరోసా నింపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్నేహిత రెండో దఫా అవగాహన కార్యక్రమాలపై కళాభారతిలో వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బందితో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బాలబాలికలకు వారి రక్షణ, భద్రతపై అన్ని పాఠశాలల్లో ఇదివరకే ఒక దఫా అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశామని అన్నారు. ఈ కారణంగా విద్యార్థుల్లో అవగాహన వచ్చి తద్వారా ధైర్యంగా ఫిర్యాదులు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు వ్యవసాయ, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, డిఆర్డి ఏ మెప్మా, పంచాయితీ అధికారులు, సిబ్బందితో ప్రతి మండలానికి ఒక టీం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు ప్రతి మంగళవారం రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారి భద్రత, రక్షణకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకుంటారని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులు ఎలా ఎదుర్కోవాలో ఎలా ఫిర్యాదు చేయాలో ఈ సభ్యులు తెలియజేస్తారని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుండి గాని, బయట వ్యక్తుల నుండి గాని ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో తమ ఫిర్యాదును వేయాలని చెప్పారు.

# నేడు "వందేమాతరం" సామూహిక గీతాలాపన

**తెలుగు వెలుగునవంబర్ 6.**





మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయల ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్, గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉదయం 10 గంటలకు వందేమాతర గేయాన్ని ఆలపించాలని సూచించారు.

# ఆరోగ్య సేవల బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ పి. ప్రావీణ్య

- 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశం.

**తెలుగు వెలుగునవంబర్ 6.**

జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్‌ల పరిమాణం, పారిశుద్ధ్యం, సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది.



# పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని ఆర్ బి ఈఈ కీ వినతి పత్రం. సిపిఎం జిల్లా కార్యధర్శి వర్గ సభ్యులు నరసింహులు.

**తెలుగు వెలుగునవంబర్ 6.**



కంది మండలంలో, పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని కోరుతూ.. సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, ఈ ఈ శ్రీనివాస్ కు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహులు మాట్లాడుతూ కంది మండలంలో, రోడ్లు గుంతలు పడి అద్వానంగా మారడం తో, వాటి వల్ల వాహనదారులకు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని, పేర్కొన్నారు, గుంతలు పడిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని, సంబంధిత ఈ ఈ వినతిపత్రం ద్వారా కోరడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించకపోవతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం: యూఎస్ఎఫ్ఐ

**తెలుగు వెలుగునవంబర్ 6.**



రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సమస్యలపై లేదని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. గురువారం సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్లు వెంటనే చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని నరేష్ హెచ్చరించారు.

# పని హక్కును... కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం.

- హామీ కొల్పోతున్న....
  ఉపాధి కూలీలు
- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి
  పి శంకర్

**తెలుగు వెలుగు నవంబర్ 6:**

రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గడం వలన పేదలు వందల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని హక్కుగా పొందాల్సిన ఉపాధిని హామీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని గురువారం నాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అగ్రహన్ని వ్యక్తం చేశారు.ఈ



సందర్బంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల కూలీలకు 12 కోట్ల కూలీ దినాలను ఇవ్వాల్సిన ప్రభుత్వం 6 కోట్ల పని దినాలను మాత్రమే ఇచ్చి మెట్ట మెదటి సారిగా రాజ్యాంగ బద్దంగా కూలీలకు అందాల్సిన ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా కాలరాస్తుందన్నారు. 6 కోట్ల మంది కూలీలకు పనులు కల్పించి నిధులు విడుదల చేసి 100 రొజుల పనిని హక్కుగా కల్పించాలన్నారు.ఏప్రెల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం పని దినాలు తగ్గాయన్నారు.ఉపాధి కూలీలకు అండగా ఉండాలని ఉపాధి హామీ చట్టాన్ని తీసుకవచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడా కూలీలకు ఇంత పెద్ద ఎత్తున కోత విదిస్తూ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడకుండా కూలీలకు జరిగే అన్యాయంలో కాంగ్రెస్ కుడా బాగస్వామ్యం కావడం బాధ కలిగిస్తుందన్నారు. వెంటనే కూలీల తరుపున కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడి కూలీలకు అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,స్వామి, దెవేందర్,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం

- భయాందోళనలో విద్యార్థులు

**తెలుగు వెలుగు అందోల్ కాంసెన్సీ ప్రతినిధి**

పుల్కల్ మండలం పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కార్తీక పౌర్ణమి రోజు క్షుద్ర పూజల సంఘటన కలకలం సృష్టించింది. పాఠశాల ప్రాంగణంలో మూడు విడి ప్రదేశాలలో



కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో కూడిన పూజా సామాగ్రి, దిష్టిబొమ్మలు కనబడటంతో విద్యార్థులు మరియు గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పూజా సామగ్రిని చూసి ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వగా, ఈ సమాచారం గ్రామంలో వ్యాపించి ప్రజలు హఠాత్తుగా పాఠశాలకు చేరుకున్నారు.ఘటన స్థలాన్ని పరిశీలించిన తర్వాత, గ్రామస్తులు పాఠశాల ఆవరణలో ఇలాంటి పూజలు జరగడం పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# సిఐటియు మండల మహాసభలను విజయవంతం చేయండి.

- కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.
- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు

**తెలుగు వెలుగు నవంబర్ 6:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో బుగ్గ వెంకట నర్సమ్మ అధ్యక్షతనలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10 న మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగే సిఐటియు మండల మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. మండలంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికై నిరంతరం కార్మిక ఉద్యమాలు నిర్వహించేది సిఐటియు మాత్రమేనని, మండలంలో ఆశా వర్కర్ల,గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నర్సరీ,పెట్రోల్ బంక్ వర్కర్స్, ఇటుక బట్టి కార్మికుల, అంగన్వాడీ,వీఓఏ,తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, కార్మిక వర్గ సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తు



పోరాటాలకు ఈ మహా సభలలో కార్యాచరణ రూపొందిస్తారని, సిఐటియు మండల మహాసభలో మండలంలోని వివిధ రంగాల కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వర్క రుక్మధరావు, అన్నవరపు ఇందిరా,ఎస్కే మాస్తాన్,తేజవత్ క్రాంతి,కట్టం జ్యోతి, ఓరుగంటి శ్రీను,వగ్గేల దారయ్య,రాజేశ్వరి పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లావిద్యార్థులను ప్రోత్సహించడానికే చెకుముకి పోటీలు: డీఈవో

**తెలుగు వెలుగు నవంబర్ 6.**



విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా చెకుముకి పోటీలు నిర్వహించడం అభినందనీయమని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయంలో చెకుముకి పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోటీలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో సూచించారు.

# విప్లవ ఉద్యమంలో అమరులకు మరణం లేదు

- భారతదేశ విముక్తి కి ప్రజాపంథా పోరాటాలే మార్గం

**తెలుగు వెలుగు నవంబర్ 6:**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో కామ్రేడ్ కిన్నెర ఎల్లక్క స్థూపం వద్ద ఘనంగా అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని కమలాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నకిరకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి, బుక్తి, విముక్తి పోరాటంలో వీర మరణం



పొందిన అమరులకు మరణం లేదని,విప్లవ ఉద్యమంలో వారు జీవించి ఉంటారని,దున్నే వానికి భూములు కావాలని, దోపిడీ, రాపిడి,పీడన,అణిచివేత లేని స్వేచ్ఛగా బతికే సమాజం కావాలని,అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారాని,పిడిత ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చారాని, వారి ఆశయాలు సాధించడానికి ప్రజాపంథా పోరాటాలే మార్గం అని, ప్రపంచ దేశాలలో సామ్రాజ్య పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తున్నాయి అని, భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున్న తిరుగుబాటు వస్తున్నాయి అని,పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి కానీ సమస్య పరిష్కారం చేయడం లేదని, ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా సంఘాల నాయకులు మడివి నాగులు గుజ్జుల శ్రీను,గుజ్జుల పాపయ్య,బైటి భద్రయ్య,చవళ్ళ శివ, బండారు నరేందర్,మడకం ఆది పాల్గొన్నారు.

# నేడు పాఠశాలల్లో సామూహిక వందేమాతరం గీత ఆలాపన: డీఈవో

**తెలుగు వెలుగు నవంబర్ 6.**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల్లో శుక్రవారం వందేమాతరం వేడుకలు నిర్వహించాలని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా



వందేమాతరం గేయాన్ని ఆలపించాలని డీఈవో ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యా ధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు.

# జాతీయ సాహస శిబిరానికి ‘తార’ విద్యార్థిని

**తెలుగు వెలుగునవంబర్ 6. జిల్లా**



కేంద్ర యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్లోని మంచు కొండల ప్రాంతంలో జరిగే జాతీ%ష్ట్రఎ%య సాహస శిక్షణ శిబిరానికి సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని శ్రీవిద్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ గురువారం తెలిపారు. రాష్ట్రం నుంచి మొత్తం 20 మంది విద్యార్థులు మాత్రమే ఎంపిక కాగా, శ్రీవిద్య అందులో ఒకరు. ఈనెల 9 నుంచి 19వ తేదీ వరకు మనాలిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు.

# రైతు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో అవినీతి అధికారి

**తెలుగు వెలుగు నవంబర్ 6:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఓ ఏఈఓ లంచం స్వీకరిస్తూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు.వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వివరాల ప్రకారం %-% మరిపెడ మండలంలోని అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు అక్టోబర్ 14న మృతి చెందాడు. రైతు బీమా కోసం ఆయన కుమారుడు గత నెల 30వ తేదీన అవసరమైన పత్రాలతో మరిపెడ వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకున్నాడు.ఈ సందర్భంగా అనేపురం క్లస్టర్ ఏ ఈ ఓ గాడి పల్లి సందీప్, బీమా పనుల కోసం రూ.20 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధిత రైతు కుమారుడు వెంటనే వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించగా, గురువారం మరిపెడ కేంద్రంలోని జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా రూ.10 వేల లంచం స్వీకరిస్తున్న సందీప్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.విషయంపై పూర్తి విచారణ అనంతరం సందీప్‌ను వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు రాజు, శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ మోసాలకు గురైతే ఇలా చేయండి’

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగునవంబర్ 6.**

విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సంగా %ష్ట్రఎ%రెడ్డి మండలం పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెల్ ఫోన్లలో వచ్చే ఏపీకే ఫైల్స్ను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి https://www.cybercrime.gov.in వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కలిసి రండి

- కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించుకోండి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 5** జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని వెంగళరావు నగర్ డివిజన్ ఓటర్లకు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి రోడ్డు షో లో పాల్గొన్నారు. అనంతరం యూసుఫ్ గూడా, రహమత్ నగర్ డివిజన్ లో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.బి ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిన అంశాన్ని మరచిపోయి, పదేళ్లు పదవుల్లో ఉన్నామన్న ధ్యాస కూడా లేకుండా అభివృద్ధిపై విమర్శలు గుప్పిస్తోందని, పదేళ్ల పాలనలో ఏం చేశారని సుహాసిని రెడ్డి ప్రశ్నించారు. స్థానికుడైన నవీన్ యాదవ్ నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతారని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6**

మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

జోన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.

కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడలో రాణించాలి.
## యువకులకు వాలీబాల్, నెట్ అందించిన

- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు




**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 6** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా.సురభి శ్రీధర్ కు నంది అవార్డు ప్రధానం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 06:** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో. వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.




## భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- 100వ జయంతి మహోత్సవము

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 6**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భగవాన్ సత్యసాయి మందిరంలో మహావతార భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100 వ జన్మదిన సందర్భంగా తేది 08.11.2025 శనివారం రోజున సా?గం? 04-00 లకు
శోభాయాత్ర ఊరేగింపు కలదు.
స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం?ర కార్తీక బ?పంచమి నుండి షష్ఠి వరకు సరియగు తేది: 09.11.2025 ఆదివారం రోజున 08.25 ని?లకు వివిధ పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 03.22 ని?లకు వివిధ హెూమాలు
తేది 10.11.2025 సోమవారం రోజున ఉ?08-22 ని?లకు పూర్ణాహుతి 09-22 ని?లకు
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి విగ్రహ ప్రతిష్ఠ మ? 12-30 ని?లకు నారాయణ సేవ (స్వామివారి అన్నప్రసాద వితరణ)
తేది: 19.11.2025 బుధవారం రోజున సా? 06.00 గంటలకు మహిళ దినోత్సవ సందర్భముగా ప్రత్యేక పూజ కలదు
తేది: 23.11.2025 ఆదివారం రోజున స్వామి వారి జయంతి ఉత్సవాలు ఉదయం నుండి రాత్రి వరకు
సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు, సర్వశక్తిమయులు అయిన భగవంతుడు ?శ్రీ సత్యసాయి? అను నామ రూపములతో అవతరించి, కలియుగములో మానవాళినుద్దరింప, అందరి హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించి, జాతి, మత, కుల, వర్గ భేదాలకు అతీతముగా విశ్వ మానవాళికి, దైవము యొక్క ఏకత్వమును, మానవత్వం యొక్క సమత్వమును




చాటిచెప్పి, అందరిని ప్రేమించు అందరిని సేవించు అన్న దివ్య ప్రభోదముచే మానావళిని దైవోన్ముఖులను గావిస్తున్న అద్భుతమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి.

ఎల్లప్పుడూ సహాయపడు ఎవరినీ బాధించకు అన్న అష్టాదశ పురాణముల సారమును ఒక్క మాటలో చెప్పి, ఇదియే మానవ జీవిత గమ్యంఎఎ అని తెలియజేసి, సర్వులచే ఆ పరోపకార మార్గాన్ని

అనుసరింపజేస్తున్న ప్రేమమూర్తి భగవాన్ బాబా.

ఆ దేవదేవుని శత వర్ష జన్మదిన వేడుకలకు వేదికగా ప్రశాంతి నిలయం అంగరంగ వైభవముగా, ముసాబగుచున్నది. శ్రీ సత్యసాయి పరబ్రహెూత్సవం సందర్భంగా విశేషమైన కార్యక్రమములతో పాటు



లక్షలాదిమందికి చక్కటి వసతి, మూడుపూటల షడ్రసోపేతమైన భోజన సౌకర్యముల భక్తి, ప్రేమలతో అందించుటకు విస్తృతమైన ఏర్పాట్లు గావించబడుచున్నవి.
ఇది ఒక అద్భుతమైన మహోత్సవం, మానవజీవితములో లభించే అరుదైన ఈ అవకాశాన్ని ప్రేమ, త్యాగములతో కూడిన సేవా భాగ్యముగా మలచుకొని, ఈ పరబ్రహ్మోత్సవములో ప్రతి ఒక్కరు కృతజ్ఞతా పూర్వకముగా పాల్గొని ఆ పరిపూర్ణ ప్రేమావతారి శత వర్ష జన్మదిన ఆశీస్సులు నిండుగా అందుకోవలసినదిగా హృదయ పూర్వక విజ్ఞప్తి
ప్రతిష్ఠా యాగాచార్యులు మండలేముల కపర్తి శర్మ స్మార్థ వేద పండితులు ఉత్తమ పౌరోహిత ఆవార్డు గ్రహీత శివ కేశవ ఉపాసకులు జమ్మికుంట ఆస్థాన వేద పండితులు. 9908690843
**కార్యస్థలం భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి జమ్మికుంట**

## ఈనెల 10వ తేదీ నుండి 15 వరకు ప్రథమ ద్వితీయ అర్ధ సంవత్సరపరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపిన కళాశాల అర్ధ ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 5**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెలుగు వెలుగు ప్రతినిధి కి చరవాణి ద్వారా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో అర్థ వార్షిక పరీక్షలు సోమవారం10/11/2025 నుండి 15/11/2025 శనివారం వరకు జరుగుతాయి అని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అందరూ హాజరై పరీక్షలు రాయాలిని వార్షిక పరీక్ష ఫీజు 14 నవంబర్ 2025 చివరి తేదీ కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు తెలిపారు.విధార్థులు అందరూ స్కాలర్ షిప్ ఆన్లైన్ లో అప్లై చేసి జిరాక్స్ పేపర్స్ కాలేజీలో అందజేయాలని తెలిపారు.కళాశాల



ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తున్నటువంటి సమయంలో ఎటువంటి భయాందోళన తినకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని ఎటువంటి ప్రశ్న పత్రంలో అనుమానాలు కలిగిన మీకు సంబంధించిన ఇన్విజిలేటర్ ను సంప్రదించి మీ సమస్యను పరిష్కారం చేసుకోవాలని రానున్న సంవత్సర పరీక్షలలో మంచి మార్కులు తీసుకువచ్చి మన కాలేజీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను కోరడం జరుగుతుందని ఇప్పటికే శ్రీమతి శ్రీ రాయరామమంచి మార్కులు తీసుకువచ్చి మన కాలేజీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను కోరడం జరుగుతుందని ఇప్పటికే శ్రీమతి శ్రీ రాయ రావు సరస్వతి కళాశాల మెదక్ జిల్లాలోని ఒక ప్రత్యేకత ఉందని ఆయన కొనియాడారు అలాంటి మంచి పేరును ఈ సంవత్సరం ప్రథమ విద్య సంవత్సర కళాశాల విద్యార్థిని విద్యార్థులు వేరు ప్రఖ్యాతలను మరింత ప్రఖ్యాతి చెందే విధంగానే వారు పరీక్షలు రాసి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా శ్రీ రాయరాముమెదక్ జిల్లాలోని ఒక ప్రత్యేకత ఉందని ఆయన కొనియాడారు అలాంటి మంచి పేరును ఈ సంవత్సరం ప్రథమ విద్య సంవత్సర కళాశాల విద్యార్థిని విద్యార్థులు వేరు ప్రఖ్యాతలను మరింత ప్రఖ్యాతి చెందే విధంగానే వారు పరీక్షలు రాసి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా శ్రీ రాయ రావు సరస్వతి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకర్షిస్తున్నామని ఆయన తెలియజేశారు

## ఆబ్సెంటిజం సర్క్యులర్ పై ఆందోళనలో కార్మిక వర్గం

- సర్కులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి
- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 06:**
ఆబ్సెంటిజం సర్కులర్ పై కార్మిక వర్గం ఆందోళనలో ఉందని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 23న విడుదల చేసిన కార్మికులని ఆందోళన గురి చేస్తుంది అలాగే భయాందోళనలకు, ఉద్యోగాలు ఉంటాయా.. పోతాయా.. సంస్థ స్థితిగతులు ఏంటి అని.. అర్థం కావడం లేదన్నారు. జనవరి 15న వార్నింగ్ లెటర్ నుంచి సస్పెన్షన్ నుంచి ఇంక్రిమెంట్లు కోత నుంచి డిస్మిస్ వరకు రెండున్నర నెలలోనే ప్రక్రియ పూర్తి చేయాలి అనే సర్కులర్ కార్మికులను భయాందోళనకు గురిచేస్తుందన్నారు.




మెడికల్ బోర్డుకి అప్లై చేసిన కార్మికునికి సంవత్సరాలు తరబడి ఉన్న గాని స్థితిగతులు తెలియవనీ,
ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదని, అడుగుతే దానికి దానికి షెడ్యూల్ లేదన్నారు. 15, 16 నెలల సర్వీస్ మిగిలిపోయినదని, ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదు అని అడుగుతే దానికి షెడ్యూల్లెదని, సంవత్సరమైన కాలమైన తర్వాత కూడా అన్ని రకాల ఇంటర్వ్యూలు మెడికల్ పూర్తయి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారు దానికి షెడ్యూల్ లేదన్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలనే కారణాలతోటే మెడికల్ బోర్డు నిర్వహించట్లేదన్నారు. అలాగే కంపెనీలో విఆర్ఎస్ కాదు సిఆర్ఎస్ అనేది కంపల్సరీ రిటైర్మెంట్స్ స్కీంని కూడా అమలు చేసి కార్మికులను బలవంతంగా వెళ్లగొట్టే కుట్ర చేస్తున్నారన్నారు. గతంలో 100 మాస్టర్లు మూడు సంవత్సరాల లేకుంటే డిస్మిస్ చేసే ప్రక్రియ ఉండేదనీ, ఈరోజు 150 మాస్టర్లకు తక్కువ ఉన్న వార్నింగ్ చార్ సీట్లు ఇంక్రిమెంట్లకు వంటి సర్కులర్లను తీసుకువచ్చారన్నారు. 19 మాస్టర్స్ ఒక నెలలో చేసినటువంటి కార్మికుని పేరు నిన్న నోటీసు బోర్డులో వేశారన్నారు. సంవత్సర కాలమంతా పనిచేసే కేవలం ఒక్క నెలలో సర్ఫేస్ అయితే 20 అండర్ గ్రౌండ్ అయితే 16కు తక్కువగా ఉన్న వారిని కూడా పిలమాడము ఏదైతే ఉందో వారిని ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మనకే మానసిక ధైర్యం కోల్పోయే విధంగా కంపెనీ వ్యవహరిస్తున్నదన్నారు. అటెండెన్స్ సర్కులర్ వెనక్కి తీసుకుని, మెడికల్ బోర్డు నిర్వహణ త్వరలో జరగకుంటే కార్మిక లోకమంతా కలిసొచ్చే కార్మిక సంఘాలతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముందుండి పోరాడుతుందని, త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కోశాధికారి చెల్పూరి సతీష్, జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వాసర్ల జోసెఫ్ రొడ్డ సంపత్, పల్లె సురేందర్, మురళీకృష్ణ, వెంకట్ రెడ్డి, రమేష్, పులిపాక శంకర్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా" ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం"

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 6** హుజురాబాద్ మండలంలోని చిన్నపాపయ్యపల్లి గ్రామంలో ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో ఉన్న ట్రాక్టర్లతో ర్యాలీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల అద్భుతమైన ప్రాముఖ్యతను గుర్తించేందుకు, ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 6న “ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం”ను జరుపుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఒక కొత్త సంచలనానికి దారి తీసే అవకాశం కలిగించే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గీసిడి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పల్లెబోయిన లక్ష్మయ్య, కోశాధికారి నరేడ్ల మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, సభ్యులు కిషన్ రెడ్డి, అనుమండ్ల వెంకట్ రెడ్డి, పల్లెబోయిన దేవరాజ్, తనుగుల ప్రవీణ్, రాజు, తిరుపతి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమురయ్య రవీందర్ కుమారస్వామి కిషన్, రొంటల ప్రభాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# లెక్చరర్ల పంచాయతీ - విద్యార్థులపై భారం

- కళాశాలలో లెక్చరర్ పెడుతున్న ఇబ్బందికి -
పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థి సంఘాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 6**

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల కట్టించింది లెక్చరర్ల పంచాయతీక లేకా - విద్యార్థులకు చదువుక**

**- జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేస్తారా లేక - విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తారా**

జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎంపీసీ లెక్చరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుంది పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ




అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో పక్క ఈ యొక్క లెక్చరర్లు వారి వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు ఈ విషయంపై నేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించారు వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించింది ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు అనే విషయం వారు తెలియజేశారు ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సిఐ కి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన కవిత టీచర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి, అమలు చేయాలి!

- టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి!!
- నన్నెబోయిన తిరుపతి, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 6**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వీణవంక మండల ఆధ్వర్యంలో మండలంలోని ఎలబాక,చల్లూరు , మామిడాలపల్లి, గంగారం, వీణవంక, ఘన్ముకుల, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై టీచర్లతో సమావేశాలను నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ గత పిఆర్సి గడువు ముగిసి రెండేళ్లు గడిచినప్పటికీ కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతపరిచి పిఆర్ సీ ని ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు.



ఉద్యోగులకు వెంటనే పిఆర్సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు హక్కుగా రావలసిన వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న టీచర్ల ఆర్థిక బిల్లులను మరియు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను తరగతిగది బోధనకు దూరం చేసే రకరకాల శిక్షణలను మరియు ఆన్లైన్ కార్యక్రమాలను విద్యాశాఖ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లను నియమించకూడదని కోరారు. కేజీబీవీ టీచర్ల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని,మాడల్ స్కూలు గురుకుల టీచర్లకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఉపాధ్యాయులు టి పి టి ఎఫ్ నిర్వహించబోయే ఉద్యమాలలో అధిక సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి గుంటి ఎల్లయ్య ,బాధ్యులు చంద్రశేఖర రావు,మధ్రి అవినాష్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సీసీఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి కొనుగోలు చేయాలి

**పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, డిమాండ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 6**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను సీసీఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలని డిమాండ్.

గురువారం రోజున జమ్మికుంటలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, మాట్లాడుతూ

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరుగార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టించి పనిచేసిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల



రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు.

రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# సమ్మక్క జాతరకు ఏర్పాట్లు..

- సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధికి ఎమ్మెల్యే అంకురార్పన..
- సింగరేణి, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్ సహకారంతో ఏర్పాట్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 06:** రామగుండం నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ పరిధి జనగామ శివారు గోదావరి నది ఒడ్డున శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 26 అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్యాచరణతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లలో నిమగ్నమై అధికారులను పురమాయించి డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని సమ్మక్క జాతర ఆలయ కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సింగరేణి మూడు కోట్ల రూపాయలు, ఎన్టిపిసి 57 లక్షలు, ఆర్ఎఫ్సిఎల్






35 లక్షలు కాగా మిగతా ఏర్పాట్లకు రామగుండం నగర పలక సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. కాగ నిత్యం రామగుండం నగర అభివృద్ధి కాంక్షించే నాయకులు దీటి బాలరాజు, పోలాస శ్రీనివాస్ పర్యవేక్షణలో డిసెంబర్ లోగా సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు అభివృద్ధి చేయాలనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆకాంక్షమేరకు అనునిత్యం అభివృద్ధికి సహకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక కేంద్రంగా వీరాజిల్లేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక త చూపెడుతున్నట్లు అందులో భాగంగా గోదావరిఖని కోదండ రామాలయం పునర్నిర్మాణం, మున్సిపల్ టీ జంక్షన్ సమీపంలో వినాయక ఆలయం, బి పవర్ సమీపలో 150 అడుగుల హనుమాన్ ఆలయంతో పాటు ఆధ్యాత్మికంగా ప్రజలను భక్తుల కొరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశయ సంకల్పంలో భాగంగా మరింత ఆధ్యాత్మికత చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసచివాలయాలకు కొత్తరూపు విజన్ యూనిట్స్‌గా మార్పు

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాల వ్యవస్థకు కొత్త రూపురేఖలు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గ్రామ సచివాలయాలకు కొత్త పేరు పెట్టే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇకపై వాటిని విజన్ యూనిట్స్ గా పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జరిగిన మంత్రులు, అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్‌గా మార్చుతున్నాం. ఇవి భవిష్యత్తులో ప్రజా సేవలకు కేంద్ర బిందువుగా నిలుస్తాయని చెప్పారు. ఇకపై ఈ విజన్ యూనిట్స్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థంగా అందించేందుకు ప్రత్యేక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పౌరులకు అవసరమైన సంక్షేమ పథకాలు, రికార్డులు, సర్టిఫికేట్లు, ప్రభుత్వ సహాయ పథకాలను ఒకే వేదికపై అందించే విధంగా ఈ యూనిట్స్ పని చేయనున్నాయి. సీఎం చంద్రబాబు విజన్ యూనిట్స్ రాష్ట్ర భవిష్యత్ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామస్థాయి పాలనను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తామని తెలిపారు.

# బీసీలను దగా చేసే పార్టీలకు భవిష్యత్తు లేదు

- డాక్టర్ సంగని మల్లేశ్వర్, పాస్ రాష్ట్ర అధ్యక్షులు



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 6**

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ జేఏసీ అష్టంగా ఆందోళనలో భాగంగా పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి మాట్లాడుతూ రిజర్వేషన్స్ అమలుకు బీజేపీ పెద్దన్న పాత్ర పోషించి, తొమ్మిదోవ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేసారు. బీసీలను ఓటు బ్యాంకుగా చూసే పార్టీలకు భవిష్యత్తులో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు దరించి పూలే ప్రాంగణంలో మౌన దీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకార్ల కమిటీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ, బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కె. వీరస్వామి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కుర్స మాజీ అధ్యక్షులు డాక్టర్ తాళ్లపల్లి నరేష్, పాస్ నాయకులు శ్రీరామ్ వీరయ్య, బోళ్ల వీరప్రతాప్, బేరే కేదారి, గుడిశాల సుదర్శన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చాగంటి శ్రీనివాస్, డాక్టర్ వంగల సుధాకర్, విద్యార్థి, తదితర సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు

# హుజురాబాద్ లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి.

- బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్.
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత.

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ , నవంబర్ 6,**

హుజురాబాద్ వద్ద వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణంకొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వము టెండర్ నోటీసు జారీ



చేసియున్నారు. ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన హుజూరాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురి కాబడే అవకాశం ఉన్నందున ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణము రద్దు కొరకు గురువారం రోజు బీసీ జేఏసీ,బీసీ ఆజాది ఫెడరేషన్, ప్రజాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్య హుజరాబాద్ మెమోరాండం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకో వలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కు తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు గైకొనబడునట్లు చూడగలరని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, కొలిపాక శంకర్, బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ తేదీన జూనియర్స్ చెస్ చాంపియన్షిప్ పోటీలు .




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6**

విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన కరీంనగర్ నగరంలో కోతి రాంపూర్ లోని అన్నమనేని గార్డెన్స్ యందు జూనియర్స్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ , సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందనీ , అండర్ 18, అండర్ 14 ,అండర్ 12, అండర్ 10 నాలుగు విభాగాలలో గెలుపొందిన విజేతలైన క్రీడాకారులకు ప్రథమ బహుమతి ట్యాబ్ , ద్వితీయ బహుమతి సైకిల్ , తృతీయ బహుమతి స్మార్ట్ వాచ్ లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన యంగెస్ట్ ప్లేయర్స్ కి స్కూల్ బ్యాగుఅందించడం జరుగుతుందనీ , టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఫార్చున్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 2%ఞ% ఈకో, ఈసీజీ, బీపీ, షుగర్ టెస్ట్ లను ఫ్రీగా టోర్నమెంట్కు విచ్చేసిన క్రీడాకారులకు , వారి తల్లిదండ్రులకు ఉచితంగా టెస్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలకు 18 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. ఔత్సాహిక చదరంగ క్రీడాకారులు 8 వ తేదీ శనివారంలోగా తమ ఎంట్రీ ఫీజు 499/- రూ,లు సెల్ నెంబర్ 7569229294 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా చెల్లించి తమ ఎంట్రీని నమోదు చేసుకోగలరు. ఇతర వివరాలకు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ 7569229294 లేదా 9030177607 నంబర్లో సంప్రదించగలరు.